ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఉదయం ... 304569

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

విజయవాడ
సోమవారం
16-9-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

సంపుటం : 61
సంచిక : 165
పుటలు : 4
వెల : 25 పైసలు




## ఈ నెలాఖరువరకు రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగకపోయే సూచన: ఉపముఖ్యమంత్రి పదవిపై ఉహాగానాలు

"ధరలు పెరిగితే పెరగనివ్వండి ఏస్టేటికప్పుడే కొనుక్కుందాం పొమ్మన్లు. లేకపోతే అక్రను విల్లలంటూ పట్టుకొంటే అదొక చావు!"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 15: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో కొత్త మంత్రుల ప్రమాణస్వీకారోత్సవం వినాయక చవితిపండుగదాటి పోయేటట్లు ప్రస్తుత సూచనలను బట్టి తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆఖరు వారంలో మంత్రివర్గం విస్తరిస్తామని అనుకొంటున్నట్లు మొదటినుంచీ చెపుతున్నా వ్యవహారం పరిష్కారం అయితే, సెప్టెంబరు 14 నే కొత్త మంత్రులు కొందరిని తీసుకొనే సన్నాహాలు చేసుకొన్నారు. కాని నిన్న రాత్రికాని అయన తిరిగి రావటానికి వీలు లేదు. కొత్త మంత్రుల గూర్చి ఆయన, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ శంకరదయాల్ శర్మ, కేంద్రమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ చర్చించారు. తొమ్మిది వరకు కొత్త వారిని తీసుకోవాలని ఆయన ఆకాంక్షగా కనిపిస్తోంది. ఆయనకు పూర్తి స్వేచ్ఛ వున్నట్లయితే ఉపముఖ్యమంత్రి పదవి కేవలం అలంకార ప్రాయమే అయింది గనుక రద్దు చేయాలని కూడా అనుకొంటున్నారు. అయితే అధిష్టానవర్గం రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థని పటిష్టం చేసే దృష్ట్యాను, పరిపాలన సాఫీగా జరగటానికీ, వివిధ వర్గాల మధ్య సహకారం పెరిగే విధంగా ఆయా వర్గాలకు సరి అయిన ప్రాతినిధ్యం ఇచ్చేవిధంగా కొత్త మంత్రుల పేర్లను ముఖ్యమంత్రి సూచన మేరకే ఖరారు చేయగలరంటున్నారు. 18వ తేదీ బుధవారం ప్రమాణస్వీకారం జరగాలనుకొంటే అది మరీ దగ్గర అవుతుందని భావిస్తున్నారు. 20 వ తేదీ ముఖ్యమంత్రి నెల్లూరు పర్యటన ఏర్పాటు చేసుకొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జోర్ బాగ్‌లో హిందీ సభలకు వెళ్లి అక్కడనుంచి ఢిల్లీ వెడుతున్నారు. కేంద్రమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఢిల్లీలోనే వున్నారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తమ వర్గం నుంచి శ్రీ వెంకటరామిరెడ్డి, శ్రీ కేశవులు, శ్రీ రాజ్‌దేవ్‌లకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రధానికి జాబు వ్రాశారని అభిజ్ఞ వర్గాలవారు చెపుతున్నారు.

సమైక్యవాదుల పక్షాన మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును, కాంగ్రెసు అధ్యక్షులు సంప్రతించదలిస్తే మాట్లాడవలసిందిగా ఆయన అనుచరులు కోరారు.

ఉపముఖ్యమంత్రిపదవి తమకు రావాలని అనుకొంటున్న శ్రీ పి. జనార్దన్ రెడ్డి ఆ పదవి వుంటే తమకు అది వచ్చి తీరాలనే అనుకొంటున్నారు. ఉపముఖ్యమంత్రి పదవి తమకు రావాలని అనుకొంటున్న సభాపతి శ్రీ పిడతలరంగారెడ్డి అది లేక పోయినా మంత్రివర్గంలో చేరుతారా అని రాజకీయ వర్గాల వారు ఎదురు చూస్తున్నారు. శాంతిభద్రతను అంతం చేయటానికే ముఖ్యమంత్రి ఆ పదవి వుండదని అన్నారని ముఖ్యమంత్రి సన్నిహితులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి అధిష్ఠాన వర్గం తమ అభిప్రాయాన్ని బలపరుస్తుందని భావిస్తున్నారు. పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనార్దన్ రెడ్డి అధిష్ఠానవర్గం క్రిందటిసారే తమకు ఉపముఖ్యమంత్రిపదవి తీసుకోమన్నప్పుడు ఈ సారి తమను వారు బాధపెడుతారా అని అనుకొంటున్నట్లు వినిపిస్తోంది. అధిష్ఠాన వర్గ నిర్ణయం ముఖ్యమంత్రి ద్వారా ఎల్లవస్తుందా అని రాజకీయ వర్గాల వారు ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రతిపక్షాలు కొందరు ఈ ఉపముఖ్యమంత్రి వ్యవహారంలో చిన్న గాలి దుమారాన్ని లేపారు. అది ఇప్పటికి అంతటితో ఆగింది.




## కృష్ణా - గోదావరి డెల్టాల్లో హెచ్చు సాగుకు పథకాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 15: కృష్ణా—గోదావరి డెల్టాలలో పంట కాల్వలలో ప్రవహిస్తున్న నీరు హెచ్చు భూమి సాగుకు వినియోగపడగల పథకాలను కృష్ణాంగా అమలు చేయాలని మధ్యతరహా నీటివనరుల శాఖా మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు ఇంజనీర్లను కోరారు.

శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఖైరతాబాద్‌లోని ఇంజనీర్ల సంస్థలో మంత్రి మాట్లాడుతూ అయిదవ ప్రణాళికలో నీటిపారుదల, విద్యుత్ పథకాల అమలు అధ్యయనం, పరిశోధన సాగించేందుకు నీలుగా ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ ఎం. వి. అప్పలనాయుడు పాల్గొన్నారు. నిన్న ఇక్కడ తెలిపారు.

అల్పాయలను సాధించడానికి ఇంజనీర్లు నిశ్చయంతో దీక్షతో పనిచేయాలని ఉద్బోధించారు. శ్రీ విశ్వేశ్వరయ్య అడుగుజాడలలో ఇంజనీర్లు నడుచుకొని వారి మహోన్నత లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు.

రాష్ట్ర విద్యుత్ మండలి అధ్యక్షులు శ్రీ నార్ల తాతారావు మాట్లాడుతూ అనుకున్న ప్రకారము బడ్జెట్ పథకాలకు నిధులు సమకూర్చనందున విద్యుత్ కొరత ఏర్పడుతున్నదన్నారు. జలవిద్యుత్ పథకాలకు బదులు పెద్ద థర్మల్ కేంద్రాలను కూడా నెలకొల్పవలసి ఉందని ఆయన అన్నారు. రాష్ట్రములో అణు విద్యుత్ ఉత్పత్తికి కూడా కృషి చేయాలని సూచించారు.

శ్రీ ఎస్. రామచంద్రరావు, శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితి విశేషాలను వివరించి, ఇంజనీర్లకు ఆయన ఆదర్శప్రాయుడని చెప్పారు.

శ్రీ హెచ్.ఇ. శేషగిరిరావు స్వాగతం చెప్పారు. వృద్ధ ఇంజనీర్లు శ్రీ ఎం.డి. గాడ్గిల్ (93) శ్రీ ఎస్.టి. తారాపోర్ (81) గార్లను ఈ సందర్భంగా సత్కరించారు. శ్రీ ఎం. ఎ. పద్మనాభం అభినందనలు తెలిపారు.

## హైదరాబాద్‌లో అంతర్జాతీయ తెలుగు అధ్యయన సంస్థ

బొంబాయి, సెప్టెంబరు 15 : భారత దేశంలోని, విదేశాలలోని పండితులు అధ్యయనం, పరిశోధన సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌లో అంతర్జాతీయ తెలుగు అధ్యయన సంస్థను నెలకొల్పడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ ఎం. వి. అప్పలనాయుడు నిన్న ఇక్కడ తెలిపారు.

బొంబాయి మహానగర ఆంధ్రప్రజా కళితకళాసమితి ఆధ్వర్యాన ఏర్పాటైన బహిరంగ సభ ప్రదర్శనానికి ఆయన ప్రారంభోత్సవంచేస్తూ వచ్చే ఏడాది ఏప్రిల్ 12 నుంచి హైదరాబాద్‌లో ఏడు రోజులపాటు ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతాయని, వివిధదేశాలనుంచి ప్రతినిధులను ఈ సభకు ఆహ్వానించడం జరుగుతుందని చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ జి. మురహరి మాట్లాడుతూ, ఈ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా, తెలుగువారి సంస్కృతిని ప్రతిబింబించే కార్యక్రమము నిర్వహించబడతాయని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో మహారాష్ట్ర ఎడ్యుకేషన్‌సొసైటీచే నిర్వహింపబడుతున్న రెండు కళాశాలలు, నాలుగు జూనియర్ కళాశాలలు, ఎనిమిది ఉన్నత పాఠశాలలకు ఆంధ్రప్రభుత్వం గ్రాంటులు యిచ్చి ప్రోత్సహిస్తున్నదని మంత్రి శ్రీ కృష్ణారావు చెప్పారు. మహారాష్ట్ర ప్రభుత్వం కూడా, ఈ రాష్ట్రంలోని ఆంధ్ర విద్యా సంస్థలకు ఈ విధంగా సహాయపడగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## ముగ్గురు దుండగులచే సైగాన్ విమానం ప్రేల్చివేత: 70 మంది దుర్మరణం

సైగాన్, సెప్టెంబరు 15 : దక్షిణ వియత్నాం గాలి గుమ్మటం దళం సభ్యులుగా పేర్కొనబడుతున్న ముగ్గురు వ్యక్తులు నేడు వియత్నాం జెట్ విమానాన్ని హైజాక్ చేయడానికి యత్నించే సందర్భంలో ఆ విమానాన్ని ప్రేల్చివేశారని, విమానంలోని వారంతా మరణించారని, విమాన సంస్థ వర్గాల వారు చెప్పారు.

జెట్ విమానం మంటలలో 62 మంది ప్రయాణికులు, 8 మంది విమాన సిబ్బంది మొత్తము 70 మంది మరణించారని, వీరిలో ఇద్దరు విదేశీయులని, మిగతావారంతా వియత్నామీయులని చెప్పబడింది.

విమానంలో ప్రేలుడుకు కొన్ని నిముషాల ముందు విమానం పైలట్ రేడియో సందేశం పంపుతూ, గాలిగుమ్మటం దళంలో సైన్యాధికారి దుస్తులలోగల ఒక వ్యక్తి విమానం కేబిన్‌లోకి బలవంతంగా ప్రవేశించి విమానం ప్రయాణాన్ని మామూలు మార్గం నుంచి మళ్లించవలసిందిగా ఒత్తిడి చేశాడని తెలిపారు. విమానం ఎక్కడ దిగవలసింది ఆదేశాలు ఇవ్వవలసిందిగా పైలట్ కోరాడు.

అయితే పైలట్ సందేశం స్పష్టంగా లేదు. విమానం అటకాయింపుదారు, ఆ విమానాన్ని ఎక్కడికి తీసుకుని వెళ్ళగోరినదీ వెంటనే తెలియలేదు. అతను కోరిన స్థలానికి తీసుకువెళ్లేందుకు అవసరమైన ఇంధనం లేదని, వాన్‌రాంగ్‌లో విమానంఆగి, ఇంధనం నింపుకోవలసివుందని పైలట్ విమానం మళ్లింపుదారునికి చెప్పినట్టు తెలుస్తున్నది.

పైలట్ సందేశం స్పష్టంగాలేదుకాని ఆ విమానాన్ని ఉత్తర వియత్నాంకు తీసుకు వెళ్ళవలసిందిగా విమానం మళ్లింపుదార్ కోరినట్టు తెలుస్తున్నది.

### విశాఖ ఉక్కు కర్మాగారం : శ్రీ ఈశ్వరరెడ్డి అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెంబరు 15 : విశాఖపట్నం ఉక్కు కర్మాగారం అయిదవ ప్రణాళికాంతానికి ఉత్పత్తి ప్రారంభిస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వాగ్దానం చేయాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి కోరారు.

## సిమ్లా ఒప్పందం పేరుతో కాశ్మీర్ విభజన: షేక్ అబ్దుల్లా వ్యతిరేకత

శ్రీనగర్, సెప్టెంబరు 15 : కాశ్మీర్‌లో న్యాయసమ్మతంగాను, స్వేచ్ఛగాను ఎన్నికలు జరిగి తాను గెలిచినప్పుడే పదవి స్వీకరిస్తానని షేక్‌అబ్దుల్లా చెప్పారు.

ఇక్కడకు సమీపంలోని బాందిపోరాలో మొన్నరాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఏవిధమైన ఒత్తిడీలేకుండా స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలని తానుకోరుతున్నానని, నిజమైన ప్రజాప్రతినిధులుమాత్రమే అధికారంలోకి రావాలని అన్నారు.

ప్రజలు తనపట్ల విశ్వాసం వుంచి తిరిగి నాయకుడుగా ఎన్నుకునే పక్షంలో 1931లో స్వాతంత్ర్యోద్యమం ప్రారంభమైనప్పుడు ప్రజలముందుగల ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయగలనని అబ్దుల్లా పేర్కొన్నారు.

కాశ్మీర్‌ప్రజల భవిష్యత్తును నిర్ణయించుకొనడంలో భారత్‌గాని, పాకిస్తాన్‌గాని మధ్యవర్తిపాత్రనిర్వహించరాదని, కాశ్మీర్ ప్రజలు ఇందుకు అనుమతించరాదని ఆయన అన్నారు.

సిమ్లాఒప్పందం పేరుతో కాశ్మీర్‌ను విభజించుకుంటామంటే ఇక్కడిప్రజలు అంగీకరించబోరని, తమకు సంబంధించిన అన్ని విషయాలు గురించి కాశ్మీర్‌ప్రజలు స్వయంగా నిర్ణయించుకుంటారని అబ్దుల్లా పేర్కొన్నారు.

కాశ్మీర్ సమస్యలో పాకిస్తాన్‌కు కూడా ప్రమేయం వున్నదని కొందరు వాదిస్తున్నారని, ఈ వాదం పొరపాటని ఆయన ఖండించారు.

కాశ్మీర్ సమస్య పరిష్కార కృషిలో భాగంగానే తాను ఢిల్లీలో కేంద్ర నాయకులతో సంభాషణలు జరుపుతున్నానని, కృషి ఫలించడానికే గట్టి ప్రయత్నం చేస్తున్నానని అబ్దుల్లా పేర్కొన్నారు.

కాశ్మీర్ సమస్యను దశలవారిగా పరిష్కరించాలని మొదట ఇక్కడి కాశ్మీర్‌లో వ్యవహారాన్ని పూర్తిచేసుకుని ఆ తర్వాత పాక్‌అక్రమిత కాశ్మీర్ వ్యవహారం చూడాలని ఆయన అన్నారు.

### స్వరణ్‌సింగ్‌తో చర్చలు

షేక్‌అబ్దుల్లా శ్రీనగర్ నుంచి ఢిల్లీవెళ్లగానే విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను కలుసుకుని చర్చలు జరిపారు. అబ్దుల్లాను కలుసుకునేముందు శ్రీ స్వరణ్‌సింగ్ ప్రధాన మంత్రితో మాట్లాడారు.

### స్వరణ్‌సింగ్‌తో అబ్జల్‌బేగ్ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 : కాశ్మీర్ భవిష్యత్తు గురించి ప్లెబిసైట్‌ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జాఅఫ్‌జల్‌బేగ్, నేడిక్కడ విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను కలుసుకుని సంభాషణలు జరిపారు.

సమితి సర్వప్రతినిధి సభ సమావేశానికి హాజరయ్యేందుకు శ్రీ స్వరణ్‌సింగ్ న్యూయార్క్ బయలుదేరివెళ్లేముందు ఈరి సంభాషణలు జరిగాయి.

శ్రీ స్వరణ్‌సింగ్, షేక్‌అబ్దుల్లాలు నిన్న సమావేశం జరిపారు.

నేడు శ్రీ అఫ్‌జల్‌బేగ్ స్వరణ్‌సింగ్‌ను కలుసుకోడానికి ముందు ప్రధాని ప్రతినిధి అయిన శ్రీ జి. పార్థసారథిని కలుసుకుని సంభాషణలు జరిపారు.

శ్రీ పార్థసారథి నేడు షేక్‌అబ్దుల్లాను కూడా కలుసుకుని మాట్లాడారు.

స్వరణ్‌సింగ్, అఫ్‌జల్‌బేగ్‌ల మధ్య చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగినవని శ్రీ బేగ్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

—:o:—

కూచ్‌బిహార్, సెప్టెంబరు 15 : వరద పీడితమైన కూచ్‌బిహార్ జిల్లాలో ఇప్పుడు జీవితావసర వస్తువుల కొరత ఏర్పడింది. గుర్తుతెలియని శవాలు పది లభించినట్లు వారు తిండి లేక మరణించినట్లు అధికార రీత్యా తెలియవచ్చింది.

## వరద బాధితులకు సహాయం: ప్రభుత్వ వైఖరిపై జనసంఘ్ విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 15 : దేశంలో వరదలకు, అనావృష్టికి గురి అయి కష్టనష్టాలకు గురిఅయిన ప్రజలకు ఉపశమనం కలుగచేసేందుకు యుద్ధ సమయంలో వ్యవహరించే అత్యవసర ధోరణిలో సహాయం చేయటం ముఖ్య కర్తవ్యం అని, భారతీయ జనసంఘం నేడు ఉద్ఘాటించింది.

తక్షణ సహాయం అందించటానికి విఫలం అయ్యేయెడల తిండిలేక ఆకలితో అలమటించి మృతులు ఎక్కువగా సంభవించటానికి అంటువ్యాధులు వ్యాపించటానికి దారితీస్తుందని జనసంఘ జాతీయ కార్యవర్గం హెచ్చరించింది. ఈ పార్టీ కార్యవర్గం ఒక తీర్మానంలో దేశంలో వివిధ ప్రాంతాల్లో వరదలవల్ల అనావృష్టి మూలంగానూ, ఏర్పడిన తీవ్ర పరిస్థితి పట్ల తీవ్ర ఆందోళనని వ్యక్తంచేసింది.

ఈ ప్రకృతివైపరీత్యాలను ఎదుర్కోటానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలు తీసుకోవటంలో ప్రభుత్వం విఫలం అయినందువల్ల, ప్రజల బాధలు ఎక్కువయి పోయాయి అని తీర్మానం విమర్శించింది.

వరదలకు, అనావృష్టికి గురైన ప్రాంతానికి తక్షణం తగినమేరకు ఆహార ధాన్యాలని తరలించాలి అని కార్యవర్గంగట్టిగాపేర్కొన్నది.

వరద కంట్రోలు బోర్డులో, వరదలకి గురైన ప్రాంతపు ప్రజల ప్రతినిధులకు కూడా స్థానం కల్పించాలని భారతీయ జనసంఘం కార్యవర్గం సూచించింది. విధి నిర్వహణలో వరద కంట్రోలుబోర్డు పూర్తిగా విఫలం అయినది అని తీర్మానం విమర్శించింది.

వరసగా ప్రతిఏట వరదలు వచ్చే నదులలో డాములుకట్టి, నీటిని సేద్యానికీ విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు వినియోగించాలని తీర్మానం పేర్కొన్నది.

### భారత్ అణ్వాయుధాలను తయారుచేసుకోవాలి

భారతదేశం అణ్వాయుధాలని తయారు చేసుకోవాలనే తమ పార్టీ వాదాన్ని రాజ్యసభలోని జనసంఘ సభ్యుడు డాక్టరు సుబ్రహ్మణ్య స్వామి నేడు తన పార్టీ వైఖరిని పునరుద్ధరించారు.

భారత్‌కు అణుశక్తి విషయంలో ఏమీ సహాయం అందజేయకుండా నిషేధం విధించాలని అమెరికా, బ్రిటన్, రష్యాలు,భావిస్తున్నవనే వార్తని బ్రిటన్ ధ్రువీకరించటంతో భారత్‌కు వ్యతిరేకంగా అగ్రరాజ్యాలు కుమ్మక్కు అయినవనే విషయం తేటతెల్లం అయిందని నేడొక పత్రిక ప్రకటనలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పేర్కొన్నారు.

ఈ అగ్రరాజ్యాలలో భారత్‌కు వ్యతిరేక వైఖరిలో, ఒక అగ్రరాజ్యానికీ మరొక అగ్రరాజ్యానికీ తేడా వుంటుందని అనుకోవద్దని, ప్రభుత్వానికి తమపార్టీ పదేపదే హెచ్చరిస్తూ, వచ్చింది అని ఆయన అన్నారు.

రాజ్య అధికారం కాపాడుకొని, అదే ధ్యేయంగా పెట్టుకొన్న అంతర్జాతీయ రాజకీయాల వాస్తవ స్వభావాన్ని ప్రభుత్వం ఇకనైనా త్వరలో గుర్తెరుగగలదనే ఆశాభావాన్ని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వ్యక్తం చేశారు.

అణుశక్తి విషయమై భారత్‌కి వ్యతిరేకంగా, అగ్రరాజ్యాలు అవలంబిస్తున్న నిషేధపు వైఖరి ఒకవిధంగా భారత్‌కు మేలేనని, దాని వలన డా. బాభా ఆశించిన స్వావలంబన లక్ష్యం సువేగంగా సాధించే అవకాశం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

దేశీయమైన నైపుణ్యాం వినియోగించుకొని, తారాపూర్, నరోరా రియాక్టర్‌లను నిర్మించడం త్వరగా సాగించవలసిందిగా ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

—:o:—

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: కాశ్మీరులో ముఖ్యమంత్రి, గవర్నరు పదవుల పేర్లను పూర్వంవలె ప్రధాని, సదర్—ఇ—రియాసర్‌లుగా మార్పు చేసే విషయాన్ని భారత ప్రభుత్వంలో ఒప్పందం కుదిరిందని తాను చెప్పినట్టు వచ్చిన వార్తలు నిజం కాదని ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్‌జల్‌బేగ్ నేడిక్కడ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బలహీన వర్గాలకు రక్షణల ఆవశ్యకత: రాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: మనదేశంలోని బలహీనవర్గాలకు, అల్పసంఖ్యాకవర్గాలవారికి రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కలిగించడంలో తప్పులేదని, అయితే ఆ రక్షణలు తాత్కాలికంగా కొంతకాలంపాటు అమలు జరిపేందుకు ఉద్దేశించినవని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు.

'సెక్యులర్ డెమోక్రసి' అనే ఇంగ్లీషు పత్రిక విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఇంకా యిలా చెప్పారు :

"సమాజంలోని కొన్ని వర్గాలు అన్యాయానికి గురిఅవుతున్నవి. అనేక శతాబ్దాలుగా వీరికి జరుగుతున్న అన్యాయాన్ని తొలగించాలి.

అన్ని మతాలను సమానంగా గౌరవించాలి. వివిధ మతాలవారిమధ్య సమానం, సామరస్యం అవసరం. ఇదే మన లౌకిక దృక్పథం. ప్రతి పౌరుడు తనకు గల బాధ్యతలను గుర్తించాలి. అందరికీ సమానావకాశాలు కలిగించాలి. ఒక్క మత విషయంలోనేగాక జీవితంలోని మిగతా అన్ని విషయాలలోకూడా సమానత్వం కలిగి వుండాలి. ఇలాంటి లక్షణాలకే విధానానికే మన రాజ్యాంగంలో గ్యారంటీ ఇవ్వబడింది.

వివిధ జాతులు, మతాలు గల మనదేశానికి లక్షణకవిధానం అవసరం. ఇది భారతీయ దృక్పథంలో అంతర్భాగం. దీనికితోడుగా మనం ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని, విజ్ఞాన విధానాన్ని అనుసరిస్తున్నాము.

మత ప్రాతిపదికగా గల రాజకీయ పార్టీలను నేను వ్యతిరేకిస్తాను. ఇలాంటి పార్టీల వల్ల దేశంలో సమైక్యత దెబ్బతింటుంది. అందువల్ల ఇలాంటి విచ్ఛిన్నకర పార్టీలను, శక్తులను గట్టిగా ప్రతిఘటించాలి."

### హిందీ భాషను సులభతరం చేయాలి

హిందీభాషను సులభతరం చేయడం అవసరమని రాష్ట్రపతి నొక్కి చెప్పారు.

పార్లమెంటు హిందీ కమిటీ, ఢిల్లీ ప్రాదేశిక హిందీ సాహిత్య సమ్మేళన్, ఢిల్లీ రాష్ట్ర భాషాప్రచార సమితి సంయుక్తంగా ఏర్పాటు చేసిన రజతోత్సవానికి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభోత్సవం చేశారు.

హిందీ భాషావాదులు దేశంలోని ఇతర భాషలవారితో సంబంధాలు నెట్టుకోవాలని, శాస్త్ర, సాంకేతిక, వైద్య పారిభాషిక పదజాలాన్ని హిందీభాషలోకి భుజుడుకోవాలని రాష్ట్రపతి సూచించారు.

## ఫ్రాన్స్ అణ్వస్త్ర పరీక్ష

కాన్‌బెర్రా, సెప్టెంబరు 15 : ఫ్రాన్స్ పసిఫిక్ ప్రాంతంలో మరో అణ్వస్త్ర పరీక్ష జరిపినట్టు, ఆస్ట్రేలియా ప్రభుత్వానికి సమాచారం అందింది.

## రాష్ట్రాలకు స్వయంపాలిత ప్రతిపత్తి యివ్వడానికి సందేహం దేనికి? తమిళనాడు ముఖ్యమంత్రి ప్రశ్న

మధురై, సెప్టెంబరు 15 : తానుప్రతిపాదించిన రాష్ట్రాల స్వయంపాలిత ప్రతిపత్తికి ఇండియన్ యూనియన్‌లో సిక్కింకు లభించిన ప్రతిపత్తికి మధ్యవున్న సామ్యాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న లుక్కడ వివరించారు.

డి. ఎం. కె. రజతోత్సవాలకు, అన్నాదురై, ఇ. వి. రామస్వామినాయకర్ జయంతి ఉత్సవాలకు శ్రీ కరుణానిధి ప్రారంభోత్సవం చేస్తూ, సిక్కింప్రజల అభీష్టాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి రాజ్యాంగం సవరించబడినదన్నారు. రాష్ట్రాల స్వయంపాలిత ప్రతిపత్తిఅంటే ఇండియన్ యూనియన్ నుంచి విడిపోవడం కాదని స్పష్టం చేస్తూనేవున్నామని, అలాంటప్పుడు స్వయంపాలితప్రతిపత్తిని యివ్వడానికి తటపటాయించవలసిన అవసరం ఏమున్నదని ఆయన అడిగారు.

రాష్ట్రాలకు స్వయం పాలిత ప్రతిపత్తి కావాలని తాను కోరినప్పుడు ఇంకోరాష్ట్రం ఏదయినా అలాంటిదానికి కోరిందా? అరిస్సా వంటి రాష్ట్రం అలాంటి ప్రతిపాదనను అమోదిస్తుందా అని తను ప్రశ్నించారని ఆయన అన్నారు. తాను కనుక ఈ ప్రతిపాదన విషయంలో విజయం సాధిస్తే కాంగ్రెస్ ముఖ్యమంత్రులుకూడా దీనివల్ల లాభాలు పొందడానికి ముందుకు వస్తారని ఆయన చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రధానమంత్రి దేశరాజధాని నగరంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినట్లుగానే ముఖ్యమంత్రులు రాష్ట్రరాజధాని నగరాలలో జాతీయ పతాకాలు ఆవిష్కరించాలని తాను చేసిన ప్రతిపాదనను కేంద్రం ఆమోదించినపుడు అందరు ముఖ్యమంత్రులు ఆ ప్రయోజనాన్ని పొందారని ఆయన తెలిపారు. ఆ విధంగానే రాష్ట్రాలకు స్వయం పాలిత ప్రతిపత్తికావాలన్న తనకోర్కెను కేంద్రం ఒప్పుకున్నట్లయితే మిగతా రాష్ట్రాలవారు కూడా ఆ ప్రయోజనంలో పాలుపంచుకోగలరని ఆయనఅన్నారు.

## సంక్షోభం తొలగింపుకు జనసంఘ విప్లవం: వాజ్‌పేయి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 15 : కాంగ్రెసు దుష్పరిపాలన వలన ఏర్పడిన సాంఘిక ఆర్థిక రాజకీయ నైతిక సంక్షోభాన్ని తొలగించేందుకు భారతీయ జనసంఘం శాంతియుత విప్లవం ప్రారంభిస్తుందని జనసంఘం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపేయీ నేడిక్కడ తెలియజేశారు.

కాంగ్రెసుపార్టీ అధికారంలో దేశం విపరీతమైన దుర్వినియోగాలకు లోను అయిందని శ్రీ వాజపేయీ యిన్నాళ్ల సాయంత్రంత్రిలా ప్రతినిధుల గోష్ఠిలో సూట్లాడుతూ పేర్కొన్నారు.

జనసంఘంకార్యకర్తలకు బాధితులుస్తాయిలో 5 లోజల పాటు యిక్కడ శిక్షణ శిబిరం నిర్వహింపబడింది. శిబిరం ముగింపు సందర్భంగా శ్రీ వాజపేయీ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ గత్యర్థ్యం విప్లవం ద్వారా సామాజిక రాజకీయ పరివర్తనం తీసుకురావాలని కృతనిశ్చయంతో కార్యకర్తలు ఇళ్లకు తిరిగి వెళ్లాలని అన్నారు.

ప్రజలు సమూహంగా మార్పు కోరుతున్నారని అనుకుంటే అహింసా పద్ధతుల్లో అవి విప్లవం సాగుతుందని ఆయన వివరించారు. ఎన్నికల పద్ధతుల్లో పార్టీ మార్పు రావాలని, వివిధ పార్టీలను ఎన్నికలలో ఎన్నిసార్లు మార్చినా ఆ ప్రజలకు ఏ ప్రయోజనం కలుగుతున్నదనీ ఆయనవెప్పారు. రిక్షావేసుకుని కూర్చున్న ప్రజల్లో పాలక వర్గాన్ని గద్దెదించడం కష్టమైనా సుదీర్ఘమైనా పోరాటానికి తాము సన్నద్ధమవుతున్నామని శ్రీ వాజపేయీ తెలిపారు.

అస్పృశ్యతా నివారణ పేరిట చట్టాలు పన్న పాలించలేనని ప్రభుత్వ విధానాలు, చట్టాలు రుజువు చేస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీకి సేవా దృక్పథం లేక పోవడం యిందుకు కారణమని ఆయన విమర్శించారు. ఇప్పటికే హరిజనులపై అత్యాచారం జరుగుతున్నందుకు ఆయన విచారం వ్యక్త పరచారు.

ఉత్తరప్రదేశ్‌లో కేవలం 32 శాతం వోట్లు సంపాదించిన కాంగ్రెసు అధికారంలోకి వచ్చిందనీ అంటే మైనారిటీ వర్గం అధికారం సంపాదించిందనీ అందువల్ల ఎన్నికల వ్యవస్థలో మార్పు తేవాలనీ ఆయన సూచించారు.

హరిజనులకు కేటాయించిన మిగులు భూములు, బంజర్లు వారి స్వాధీనం కావటానికి జనసంఘం ఆందోళన సాగిస్తుందని శ్రీ వాజపేయీ తెలిపారు. పరిశ్రమలు ఏవయినా మూసుకుంటే సాధన చర్యలు నిర్మాణం కూడా తమ నిర్వచన పరిధిలో భాగాలు అని అయన చెప్పారు.

## డి. పి. ధార్ మాస్కో రాక: భారత్, రష్యా ఆర్థిక సహకారం విస్తరణపై చర్చలు

మాస్కో, సెప్టెంబరు 15 : భారత ప్రణాళికా సంఘ మంత్రి శ్రీ డి. పి. ధార్ నిన్న ఇక్కడకు వచ్చారు. భారత్, రష్యాల మధ్య ఆర్థిక, రాష్ట్ర, సాంకేతిక సహకారం అభివృద్ధి చేసుకునే విషయాలపై ఇక్కడ చర్చలు జరుపుతారు. ఉభయ దేశాల మధ్య సహకారాన్ని సాధించడానికి విస్తృతమయిన సంస్థ శనివారం 17 నుంచి సమావేశాలు ప్రారంభిస్తుంది.

సోవియెట్

# సాలీనా 90 వేలటన్నుల వంట గ్యాసు ఉత్పత్తి: ఐ. ఒ. సి. సంకల్పం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15: అద్భుత భారిలో వంటగ్యాసు ఉత్పత్తిని సాలీనా 70 వేల టన్నుల నుంచి 90 వేల టన్నులకు పెంచడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐ. ఒ. సి.) సంకల్పించింది. దీనివల్ల కిరసనాయిలు దిగుమతిని తగ్గించడానికి వీలవుతుందని, సంస్థ అధ్యక్షుడు శ్రీ పి. ఆర్. దాస్‌గుప్తా నేడిక్కడ తెలియ జేశారు.

సాలీనా 10 వేల టన్నుల వంటగ్యాసు మాత్రమే ఉత్పత్తి చేయాలని మొదట అనుకున్నామని, అయితే యిప్పుడు ఉత్పత్తి ఏడింతలయినదని, దీనిని 90 వేల టన్నులకు పెంచడంవల్ల కిరసనాయిలు దిగుమతిని తగ్గించడంవల్ల సాలీనా మూడు నాలుగు కోట్ల రూపాయలు విదేశీ మారకద్రవ్యాన్ని పొదుపు చేయవచ్చునని శ్రీ దాస్‌గుప్తా పేర్కొన్నారు.

హల్దియా చమురుశుద్ధి కర్మాగారానికి 70 కోట్ల రూపాయలు పెట్టుబడి అవసరమని, ఈ మొత్తాన్ని ప్రధానంగా తమ సంస్థ సొంతవనరులనుంచే సమకూర్చడం జరుగుతుందని ఆయన చెప్పారు.

## ఉయ్యూరులో రైతు శిక్షణ శిబిరం

ఉయ్యూరు, సెప్టెంబరు 15: ఉయ్యూరులో రైతుశిక్షణ శిబిరానికి శ్రీ ఎన్. జి. రంగా ప్రారంభోత్సవంచేశారు. రైతు సమాఖ్య అధ్వర్యాన ఏర్పాటుచేసిన ఈ శిబిర ప్రారంభోత్సవానికి శాసనసభ్యుడు డా. కనకమేడల రంగారావు అధ్యక్షత వహించారు.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు స్వాగతం పలికారు.

గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలనుండి ప్రతినిధులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారు.

అన్ని రంగాలలో కులతత్వం ప్రబలడం నట్లు శ్రీ రంగా తను విచారం వ్యక్తపరచారు.

సాంద్ర వ్యవసాయాన్ని కొనసాగించాలని గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ కూలీలకు కూడా సౌకర్యాలు కలుగచేయాలని ఆయన అన్నారు.

శ్రీ ఎం. వి. రామమూర్తి ప్రసంగించారు.

—:o:—

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై దాడి: రాజశేఖరరెడ్డి విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 15: దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పై అభివృద్ధి నిరోధక 'సామ్రాజ్యవాద శక్తుల' దాడిని ఎదుర్కోటానికి గాను, సోషలిస్టుశక్తులూ, ప్రజాస్వామిక శక్తులూ సంయుక్తంగాసమీప్తిగా సమీకరించబడటం ఆవశ్యకమనిభారత కమ్యూనిస్టు పార్టీ చేసనల్‌కార్యవర్గి కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖరరెడ్డి నిన్న గట్టిగా నొక్కి చెప్పారు.

"మార్క్సిస్ట్ ఎడ్యుకేషన్ సొసైటీ" రెండు రోజుల పాటు నిర్వహించదల్చిన రాష్ట్ర స్థాయి సదస్సుకు నిన్న శ్రీ రాజశేఖరరెడ్డి ప్రారంభం చేస్తూ, భారతీయ అశేష జన సామాన్యం, ఇలోధికంగా విప్లవ దోరణి పెంపొందించుకొంటూ వుండేసమయంలో అభివృద్ధి నిరోధక, సామ్రాజ్యవాద శక్తులు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పై తమ దాడిని ఏ విధంగా ఉధృతం చేసింది శ్రీ రాజశేఖర రెడ్డి వివరించారు.

అయూబ్‌ఖాన్ యొక్క ప్రాతినిధిక ప్రజాస్వామ్యం— బేసిక్ డెమొక్రసీ— బలపరిచిన ఏకైక భారతీయుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ మాత్రమేనని శ్రీ జయప్రకాశ్ ఉద్యమం దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి, సైనిక నియంతృత్వానికి దారి తీయటానికి ఉద్దేశింపబడ్డదని శ్రీ రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు.

## కాశ్మీర్‌పై షేక్‌తో చర్చలు: వాజపేయీ విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 15: జమ్మూ—కాశ్మీర్ శాసన సభని రద్దుచేసి, ఎన్నికలు జరపాలనే షేక్‌అబ్దుల్లా ప్రతిపాదనని ఆమోదించలేదని జనసంఘం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజపేయీ ఇవేళ భారత ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాశ్మీర్‌లో ఎన్నికలు జరపటానికి కేంద్రం అంగీకరించటమంటే ప్రపంచ రాజ్యాలలో మన కీర్తి ప్రతిష్టలు దెబ్బతింటాయనీ, అంతకంటే అసంబద్ధమైన విషయం ఉండదనీ శ్రీ వాజపేయీ విశేళరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

షేక్ అబ్దుల్లా షరతులను అదేసిస్తూన్నారని శ్రీ వాజపేయీ ఆరోపించారు.

బిహార్‌లో శాసన సభను రద్దు చేయాలనే ప్రతిపాదనను ప్రోసిడేసిన కాంగ్రెసు పార్టీ, కాశ్మీర్ వ్యవహారంలో, షేక్ ప్రతిపాదనలను ఆలోచించటం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.

మన విదేశాంగమంత్రి, కాశ్మీర్ వ్యవహారం గురించి షేక్‌తో సంప్రదించటం పొరపాటనీ, అట్లా సంప్రతించుటవల్ల, సభ్య దేశాల్లో కాశ్మీర్ గురించి దాని ప్రతిపత్తి గురించీ, వేరే విధమయిన ఆలోచనలకు అస్కారం కలుగుతుందని శ్రీ వాజపేయీ అన్నారు. షేక్‌ని నమ్మటానికిలేదనీ, స్వతంత్ర కాశ్మీరికి అధిపతి కావాలని ఆయన భావిస్తున్నాడనీ, ఇతర దేశాల నుండి కూడా, ఆయనకి నిధులు వస్తున్నవనీ శ్రీ వాజపేయీ ఆరోపించారు

## తిరిగి మధ్యంతర ఎన్నికలు ప్రకటించే అవకాశం: వాజపేయీ పునరుద్ఘాటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 15: శ్రీమతి ఇందిరాగాంధి హటాత్తుగా తిరిగి మధ్యంతర ఎన్నికలు జరుపుతుంటానే జనసంఘం వాదాన్ని ఆ పార్టీ నాయకుడు శ్రీ అటల్‌బిహారీవాజపేయీ నేడిక్కడ పునరుద్ఘాటించారు.

శ్రీ వాజపేయీ హైదరాబాద్ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగం, పరిపాలన సజావుగా నడిచినట్లయితే 1976 లోగా సమగ్రమైన ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం వస్తుందని, న్యాయపీఠి, కన్నా నుండి వచ్చిన సిఫారసులు మంటి పరిస్థితి ఏర్పడ్డాయని తెలియం ప్రభుత్వాలకు ఎలా ఉన్నదో తెలియదు కాని ప్రజలకు మధ్యంతర ఎన్నికలు కావాలనే కోరిక బలంగా ఉన్నదని ఆయన అన్నారు. ఆ ఎన్నికలు ఎప్పుడు జరిగినా జనసంఘం పోటీ చేస్తుందని శ్రీ వాజపేయీ పునరుద్ఘాటించారు.

## పటమట లైన్స్‌క్లబ్ సేవలు

విజయవాడ, సెప్టెంబరు 15: తమ శిశు సంక్షేమ పథకాన్ని అమలుపరచడానికి పటమట లైన్స్‌క్లబ్‌వారు శ్రీ అమరవాణి నికేతన్ అప్పర్ ప్రయిమరీ పాటశాలను ఎన్నుకొన్నారు. శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. పథకంకు శ్రీ ఎ. ఎం. గోవర్ధన్ ప్రారంభోత్సవం చేశారు.

విద్యార్థులకు వైద్య పరీక్ష లూ పథకం కింద సమకూరుస్తారు. విద్యార్థులకు ఆధునిక విద్యా పరికరాలు కూడా సమకూరుస్తారు.

డా. ఎం. డి. రామారావు, డా. ఎన్. వి. కృష్ణారావు వైద్య పరీక్ష చేశారు.

300 మంది విద్యార్థులకు పలకలు, పెన్సిళ్లు, మిటాయి, ఎక్సర్‌సైజు పుస్తకాలు యిచ్చారు.

పటమట లైన్స్‌క్లబ్ సమావేశం సోనా విజన్ హాలులో జరిగింది. శ్రీ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. శ్రీ ఎ. యం. గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యదర్శి శ్రీ జి. ఎస్. శ్రీధర్ వందన సమర్పణచేశారు.

ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుస్సుబ్‌ఖాన్ విజయవాడలో పేదసాకీను కుటుంబాలకు ఋణం పద్ధతిపైన కుట్టుమిషన్‌లు పంపిణీచేసిన దృశ్యం. ఈ సందర్భంగా జరిగిన సభకు కలెక్టరు శ్రీ వేణుగోపాల్ అధ్యక్షత వహించారు.

# సహాయ కార్యక్రమాలకు రు 200 కోట్లు: శ్రీనివాసులరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 15: రాష్ట్రంలో కరువు పరిస్థితి ఎదుర్కొన్నదానికి రెండువందల కోట్ల రూపాయలు యివ్వవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరాలని శాసన సభ్యుడు శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు జిల్లాలో వర్షాలులేని కారణంగా నాట్లు పడలేదని, కొన్ని ప్రాంతాలలో వేసిన నాట్లు ఎండిపోతున్నాయని కిలోబియ్యం మూడు రూపాయలు అమ్ముతున్నారని శ్రీ శ్రీనివాసులరెడ్డి ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

రాపూరు తాలూకాలోని కండ్లేరు, పెన్నార్ లపై బాలెన్సింగ్ రిజర్వాయరులు నిర్మించవలే సామశింప్రాజెక్టు సదుపాయాలను నెల్లూరుజిల్లాలోని మెట్ట ప్రాంతాలకు విస్తరింపజేయవచ్చునని ఆయన సూచించారు. ప్రాజెక్టు భవిష్యత్తు విస్తరణను దృష్టిలో ఉంచుకుని, డామును నిర్మించాలని, బాలెన్సింగ్ రిజర్వాయరులు నిర్మిస్తే నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం వరదలువల్ల దెబ్బతింటున్న ఆయకట్టు ప్రాంతం దెబ్బతినదని ఆయన అన్నారు.

జిల్లాలో కరువు నివారణ కార్యక్రమాలను వెంటనే ప్రభుత్వం చేపట్టి వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని, రాష్ట్రంలోని కరువు జిల్లాలలో ఎక్కువ చౌకధర దుకాణాలు ఏర్పాటు చేయించాలని, పశువుల మేతను సరఫరా చేయాలని, కొత్త బావులను త్రవ్వించాలని, పాడుపడినబావులను మరమ్మతు చేయించాలని శ్రీ శ్రీనివాసులరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## చిలీలో సి. ఐ. ఎ. చర్యలు

వాషింగ్టన్, సెప్టెంబరు 15: చిలీలో గత యేడాదిలో సాల్వడార్‌అలెండీ ప్రభుత్వాన్ని కూల్చడ్రోయడంలో తమ సంస్థకు సంబంధం లేదని సి. ఐ. ఎ. అధ్యక్షుడు విలియం కాల్బీ నిన్న ఇక్కడ చెప్పారు.

చిలీలో సి. ఐ. ఎ. రహస్య కార్యకలాపాలు గురించి వచ్చిన ఆరోపణలను మాత్రం ఆయన నిరాకరించలేదు.

# ధాన్యం సేకరణ ధర క్వింటాల్ రు. 85 గా నిర్ణయం కాగల సూచన

హైదరాబాదు, సెప్టెంబరు 15: ధాన్య సేకరణ ధర క్వింటాల్‌కు రు. 85 లుగా బహుశ నిర్ణయం కావచ్చునని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఢిల్లీనుంచి గత రాత్రి ఇక్కడకు రాగానే విలేఖరులతో మాట్లాడుతూ సూచించారు. ధాన్యసేకరణ ధర ప్రస్తుతం క్వింటాల్‌కు రు 70 లుగా వుంది. దానిని పెంచవలసిన అవసరం కలదని శ్రీ వెంగళరావు ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సభలో గట్టిగా వాదించారు.

ముఖ్యమంత్రుల సభ చర్చల దోరణిని గురించి ఢిల్లీనుంచి పి. టి. ఐ. విలేఖరి కింది విధంగా వ్రాస్తున్నాడు:

ముఖ్యమంత్రుల సభ చర్చలను బట్టి రెండు విషయాలు స్పష్టమైనాయి. 1 ధాన్యం సేకరణ క్వింటాల్‌కు రు 74 లుగా వుండాలని వ్యవసాయ ధరల సంఘం చేసిన సూచనను ముఖ్యమంత్రులు ఆమోదించలేదు. (2) వర్షాభావం, విద్యుత్తు, ఎరువుల కొరతవల్ల రాష్ట్రాలకు కేటాయించిన మేరకు ధాన్యం సేకరణ జరగదని ముఖ్యమంత్రులు కేంద్రానికి స్పష్టంగా చెప్పడం. అంతేకాదు సేకరణ విధానం లేదా ముతక ధాన్యాల రవాణా పద్ధతిని మధ్యకాలంలో మార్చడంవల్ల రైతులలో విశ్వాసం సడలగలదని, సేకరణ ధరలు విత్తనాలపడే సమయంలో ప్రకటించడం చాలా అవసరమనికూడా ముఖ్యమంత్రులు స్పష్టంగా చేశారు. ఇక వ్యాపారులను నమ్మడానికి వీలుపడదని, ఆహార ధాన్యాలలోనేకాక, ఇతర జీవితావసర వస్తువులలో కూడా ప్రభుత్వపరంగా వాణిజ్యపు ఏర్పాట్లు జరగాలని కొందరు ముఖ్యమంత్రులు సూచించారు.

పంజాబు ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ రైతులకు న్యాయం జరగాలంటే ధాన్యసేకరణ ధర క్వింటాల్‌కు రు 100 అయినా వుండాలన్నారు. వ్యవసాయ నిపుణులు పుస్తకాలలోని పాటాలువల్లనూ సూచనలుచేసిలాభంలేదన్నారు ఎరువుల ధర 90 శాతం, తెగుళ్ల నివారణ మందుల ధరలు 75 శాతం, నీటి తీరువా రేట్లు 25 శాతం పెరిగినప్పుడు, విదేశాల నుంచి హెచ్చు రేట్లకు ఆహారధాన్యాలు దిగుమతి చేస్తున్నప్పుడు స్వదేశంలో రైతులకు హెచ్చు ధరలు చెల్లించడం వాస్తవ దృష్టి అనిపించుకోగలదన్నారు. ఎరువులు, విద్యుత్తు కొరతగా వున్నప్పుడు రైతుల నుంచి ధాన్య సేకరణ కష్టం కాగలదన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ తన రాష్ట్రంలో రెండువేల లక్షల టన్నులు కాక లక్షా ముప్పాతిక వేల టన్నులు మాత్రమే సేకరించగలమన్నారు. సేకరణ ధర రు 85 లుగా వుండాలని సూచించారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పథి ధాన్యం ధర నిర్ణయంలో వాడకుండార్ల సంగతి కూడా గుర్తుంచుకోవాలన్నారు. ఏక రాష్ట్ర ఆహారమండలాలు కొనసాగాలని కోరారు.

మధ్యప్రదేశ్ ఆహారమంత్రి శ్రీ కె. ఎల్. శుక్లా విదేశాల నుంచి ధాన్యాల దిగుమతి హెచ్చుగా జరగాలన్నారు. ఇందుకు కావలసిన విదేశీ ద్రవ్యాన్ని చక్కెరను హెచ్చుగా ఎగుమతిచేసి సంపాదించాలని సూచించారు. ధాన్యాల సేకరణ రాష్ట్రాలవారిగా వుండాలని, వ్యవసాయ ఖర్చులు పలురకాలుగా మారతాయని వాదించారు.

యు.పి. ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ఆహారధాన్యాల ధరల సంఘం చేసిన సిఫార్సులను వ్యతిరేకించారు. గుత్త పద్ధతిని ధాన్య సేకరణ జరగాలన్నారు. ధరల మధ్య సామ్యం వుండాలనికూడా కోరారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ధాన్యానికి హెచ్చు సేకరణ ధర, రైతులకు గిట్టేలాగు కాగలిగిన రేటు నిర్ణయించనప్పుడు ధాన్యసేకరణ కష్టం కాగలదని గట్టిగా చెప్పారు. క్వింటాల్‌కు రు. 90 ల నుంచి రు. 100 ల వరకు రేట్లువుండాలని, రైతుల వద్ద లెవీ వసూళ్ళు, ముతకధాన్యాలకు రవాణా స్వేచ్ఛ కావాలన్నారు. పంపిణీవ్యవస్థను పటిష్టంగా వుండాలన్నారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ మణి తమ రాష్ట్రంలో లక్షటన్నుల ధాన్యసేకరణ అసంభవమన్నారు. ధాన్యసేకరణ ధర ధాన్యాల ధరల సంఘం సూచించిన అంకెకు దగ్గరగా వుండాలని కోరారు. తమిళీ తరుగు రాష్ట్రం కనక కేంద్రం హెచ్చుకోటా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ శరత్‌చంద్ర సిన్హా దాదాపు కేరళ వాదనను సమర్థించారు. తమ రాష్ట్రంలో వరదలు వచ్చినందున అనుకున్నంతగా ధాన్యసేకరణ జరగదన్నారు. అన్ని వస్తువుల ధరలు ఒక స్థాయిలో వుంచనప్పుడు ధాన్యానికి ఎంతధర నిర్ణయించినా ప్రయోజనం వుండదని హెచ్చరించారు.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ వర్షాభావం, విద్యుత్ కొరతవల్ల ధాన్యసేకరణ హెచ్చుగా జరగదన్నారు. అలాగే తమిళనాడు ఆహారమంత్రి శ్రీ నారాయణస్వామి, బీహారు ముఖ్యమంత్రి శ్రీ గఫూర్‌లు ధాన్యసేకరణ అనుకున్నంతగా జరగదని చెప్పారు. ధాన్యానికి సేకరణధర క్వింటాల్‌కు రు 100 లు వుండాలని హర్యానా, రాజస్థాన్‌లు, రు 90 లు వుండాలని తమిళనాడు సూచించాయి.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎస్. రే, కాశ్మీర్ ఆహారమంత్రి శ్రీ గులామ్ రసిద్‌ఖాన్‌లు హెచ్చుధర నిర్ణయంవల్ల ఇతర రాష్ట్రాల సరుకుల ధరలు ఇంకా పెరగగలవని హెచ్చరించారు.

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ప్రభుత్వం పంపిణీ ఏర్పాట్లకింద వున్న 10 కోట్ల మందికి, మామూలు మార్కెట్‌మీద ఆధారపడివున్న 50 కోట్ల మందికి ధాన్యాల సప్లయిలో సమన్వయాన్ని సాధించవలసి వుందని, అదృష్ట్య ధాన్యసేకరణ—పంపిణీ ఏర్పాట్లు జరగాలన్నారు. దేశంలో ఆహారధాన్యాల క్లిష్ట పరిస్థితి నివారణకు ఏమార్గాన్ని అనుసరించాలన్నది ముఖ్యమంత్రులు చర్చించారేకాని, ఒక ఫార్ములాన్ని రూపొందించలేదన్నారు. మొత్తం మీద అధికోత్పత్తికి హెచ్చు ప్రాధాన్య మివ్వవలసివుందన్నారు.

## ఆహారంలో ఆంధ్రప్రదేశ్ స్వర్గసీమ

హైదరాబాద్, సెప్టెంబరు 15: ఆహారం విషయంలో ఇతర రాష్ట్రాలు ఎదుర్కొంటున్న చిక్కుల దృష్ట్యా చూస్తే, ఆంధ్రప్రదేశ్ పరిస్థితి స్వర్గంలాగావుందని ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొని గత రాత్రి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్రంలో సేకరించిన 7.2 లక్షల ఆహారధాన్యాలు చాలా ఎక్కువ అని, కేంద్ర నిల్వలకు, రాష్ట్రం నాలుగు లక్షల టన్నులు ఇచ్చిందని కూడా ముఖ్యమంత్రి వివరించారు.

—:o:—

## ఉద్యోగాలకు "స్థానికుడు": త్వరలో ఉత్తర్వు జారీ

హైదరాబాద్, సెప్టెంబరు 15: ఆరు సూత్రాల పథకంక్రింద ఉద్యోగ నియామాలకుగాను స్థానిక అభ్యర్థి అనే దానికి నిర్వచనం పదిపదిహేను రోజులలో తుది రూపానికి రాగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఢిల్లీ నుంచి గతరాత్రి ఇక్కడికి రాగానే చెప్పారు.

విద్యాలయాలలో ప్రవేశానికి స్థానిక అభ్యర్థి అనే దానికి నిర్వచనమిస్తున్న రాష్ట్రపతి ఉత్తర్వు ఇదివరకే జారీ అయింది.

—:o:—

## బీహార్‌లో ఉధృతంగా వరదలు

పాట్నా, సెప్టెంబరు 15: గత 36 గంటలలో 25 అంగుళాలవర్షం పడడంతో తూర్పు, పశ్చిమ చంపారన్ జిల్లాలలో 25 లక్షల జనాభా వరద దెబ్బకు గురి అయినట్టుబిహార్‌మంత్రులుశ్రీరామేష్ ప్రసాద్‌వర్మ, శ్రీ నరసింగ్ చైతాలు ఒక ప్రకటనలో అన్నారు.

## భళిరా!... ఎల్లోరా!!

ఓన్లా దక్షరలు వున్న యీ రచయితకు ఆవేశం ఎక్కువ. అదే ఇతని కవితకు జీవం, జీవితం. జానపద రచనా రాజ్యంలో ఇతడి కొక ప్రత్యేక స్థానం వున్నది. పరిక్షించి, పరిశోధించి, ప్రయోజనం వుండే ఫలితాలను పొందగలిగాడు. నిరంతరం నూతనత్వం కోసం తాపత్రయపడే మనస్తత్వం ఇతని కలానికి వున్నది.

ఇతగాడు ఇటీవల ఒక సినిమా పాట రాయడం జరిగింది. అదేమిటన...

"దర్శలో దొరగారూ
దరువులో గురువుగారూ
మాస్టార్లూ...మాస్టార్లూ." ఈ పాట మేహూలయా మూవీస్‌వారి "ఇల్లు—వాకిలి" చిత్రంలో చోటుచేసుకుంది. పాటను విన్నవాళ్లందరూ "భళిరా—ఎల్లోరా" అని అభినందించారు. తాలిపాటలోనే ప్రళయసంధుకొన్న ఎల్లోరా, సల్లి లాసీ పాటలకు కూడా అలాంటి దానినే చవిమాదాలని కాంక్షిస్తున్నాను.

## 'శ్రీ జగన్నాథ వైభవం'

పుష్పా ఆర్ట్ మూవీస్ పేరిట కీ. శే. డి. ఎల్. నారాయణ నిర్మించ సంకల్పించిన 'శ్రీ జగన్నాథ వైభవం' చిత్రాన్ని వారి మిత్రులు శ్రీ బి. వి. సూర్యారావు నిర్మించబోతున్నారు.

తెలుగు, ఒరియా, హిందీ భాషలలో ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మితమయే ఈ చిత్రానికి పూరీలో వలసిన దృశ్యాలను చిత్రీకరించటానికి ఒరిస్సా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. చిత్రకథా రచనకు పూరీ వాస్తవ్యుడు పద్మశ్రీ సదాశివరథ శర్మ సహకరించారు. తెలుగు చిత్రానికి కథ, మాటలు—శ్రీ వడ్డాది, దర్శకత్వం—శ్రీ అడ్డాల నారాయణరావు, సంగీతం శ్రీ ఎస్. డి. బాబురావు నిర్వహిస్తారు.

## చిత్రసమీక్ష: 'ఫిర్ కబ్ మిలోగే'

పవిత్రమైన ప్రేమ ఎడబాటును సహించలేదు. ప్రేమికులు ఎన్ని వెతలు చెందినా చివరకు ఒకటవుతారు.

సామాన్యజీవితాన్ని గడిపే రాజేష్ అనేయువకుడు తాను కష్టపడి సంపాదించిన డబ్బును కూడబెట్టి వినోదయాత్రకోసం ఒక హిల్ స్టేషన్‌కు వెడతాడు. అక్కడ ఒక అందమయిన అమ్మాయితటస్థపడుతుంది. ఇద్దరు ప్రేమించుకుంటారు. వీరిద్దరినీ వేరు చేయాలని మరో జంట ప్రయత్నించడం వల్ల అనుకోని సంఘటనలు జరిగి, కథ అనేక విచిత్రమయిన మలుపులు తిరిగి తుదకు ప్రేమికుల జంట ఏకమవుతుంది.

ఈ చిత్రమంతా హిల్‌స్టేషన్ ప్రాంతంలోని రమణీయరంగుల దృశ్యాలతో నిండివుంది. రాజేష్‌గా బిస్వజిత్ హుషారుగా నటించాడు. మాలాసిన్హా ద్విపాత్రాభినయం చక్కగావుంది. కొండజాతి యువకునిగా దిలీప్‌కుమార్ నటన ఈ చిత్రానికి ప్రత్యేకాకర్షణ. సంగీతం:ఆర్. డి. బర్మన్. శివాలయ ఫిల్మ్స్ బ్యానర్ క్రింద హృశికేష్‌ముఖర్జీ నిర్మించిన ఈ చిత్రం ఆంధ్రలో సవరంగ్‌మూవీస్ ద్వారా విడుదలైంది.

—సి. ఎస్. బి.

## దినఫలం

16-9-1974 సోమవారం

శక సం. 1896 భాద్రపద మాసం 25

★ మేషం:— అనవసరమైన సందేహాలు కలుగుతాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

★ వృషభం:— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభించగలవు.

★ మిథునం:— మీ కార్యక్రమాలు అడపుడిగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

★ కర్కాటకం:— మీ కార్యక్రమాలు మరుకుగా సాగుతాయి. మిత్రుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది.

★ సింహం:— ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. కుటుంబ సంతోషం లభిస్తుంది.

★ కన్య:— అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. సాటివారితో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి.

★ తుల:— సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. ప్రయాణాల్లో ప్రయాసకు గురి కాగలరు.

★ వృశ్చికం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

★ ధనుస్సు:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు మేర్పడతాయి.

★ మకరం:— మీ కార్యక్రమాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు ఆరోగ్యం బాగుంటుంది.

★ కుంభం:— మీ ప్రయత్నాలకు అటంకాలు వస్తాయి. అకస్మాత్తుగా వ్యయం జరుగుతుంది.

★ మీనం:— కుటుంబ సంతోషం లభిస్తుంది. వ్యాపారంలో నష్టాలు కలుగుకుంటారు.

—మహేష్

## డాక్టర్ కబుర్లు

### వాంతులు

గతవారాలలో కడుపులో రాగల 'అల్సర్'ల గురించి, నోటిలో ఏర్పడే రోగాల గురించి తెలుసుకొన్నాము.

వాంతులు రావటం అనేది సాధారణమైన విషయమే అయినా, అది తరచూ ఏర్పడితే, గమనించ తగ్గ విషయం.

ఈ వాంతులు (దోకులు) చిన్నపిల్లలలో ఎక్కువగా కనబడుతున్నాయి.

### కారణాలు

చిన్న పిల్లలలో నోటిలోనుంచి కొద్దిగా 'పెరుగు' లాగా ద్రవం బయటికి రావటం వల్ల—వీటిని వాంతులని భ్రమ పడి వైద్యుల వద్దకు రావటం జరుగుతున్నది. ఇలా జరగటం వాంతులవల్ల కాదు. దీనిని 'రూమినేషన్' అంటారు. ఇంకా వివరంగా చెప్పాలంటే త్రాగిన పాలను, కొద్దిగా తిరిగి నోటిలోనికి తెచ్చుకొని 'నెమరు' వేయటమే!

శిశువు జన్మించగానే వాంతులు రావటం కొంతవరకూ సహజమే, కాని అవి నిరంతరంగా ఉండి, శిశువు పెరగకపోతే వైద్యసహాయం అవసరం. నోటినుండి కడుపుకు పోయే 'ఇసోఫెగస్' అనే గొట్టం చిన్నదిగా వున్నా, లేక ద్వారం బంధము ఏర్పడినా ఇలాజరుగుతుంది. కడుపునించి చిన్నపేవులకు పోయే మార్గంలో అవరోధం (కండరములు ఎక్కువ బలిష్ఠంగా ఉన్నప్పుడు) ఏర్పడితే కూడా ఎక్కువగా ఈ వాంతులు ఏర్పడతాయి. దీనినే వైద్యులు పైలోరిక్ స్టినోసిస్ అంటారు. పాలు త్రాగిన 1 గం. నుంచి 2 గం. లోపున, శిబువు కడుపునెప్పితో మెలికలు తిరిగి, పెద్ద పెట్టున వాంతి చేసుకుంటుంది. ఈరోగం తరచూ మగపిల్లలలో 1 నెల వయస్సు లోపల ఎక్కువగా ఏర్పడుతుందని వైద్యుల అభిప్రాయం.

శిశువులకు సరిఅయిన పరిమాణంలోను, పాలు—నీరు కలిపే విధానంలోను తగినంత శ్రద్ధ చూపకుండా పాలు పట్టడం మరొక ముఖ్యకారణం. పిల్లలు ఏడ్చినప్పుడల్లా పాలు పట్టడం, మరీ చిక్కగా ఇవ్వడం, లేక ఎక్కువ నీరు కలిపి ఇవ్వటం వల్ల ఇలా జరిగేఅవకాశం ఎక్కువ.

ఇవిగాక అంటువ్యాధులు, మితిమించి ఆహారం తీసుకోవటం, చిన్నప్రేవులలో ద్వారబంధమేర్పడటం, 'అపెండిసైటిస్' ఉన్నప్పుడు, మెదడు దానికి సంబంధించిన భాగములు వాపుకలిగి ఉండటం, డయాబెటిస్, యురేనియా—మొదలయిన రోగాలు, కొన్ని మందులు శరీరానికి పడకపోవటం, విష పదార్థములు కడుపులోనికి వెళ్ళినప్పుడు వాంతులు రావటం మొదటిలక్షణ మవుతుంది.

సైకలాజికల్ (మెదడు యొక్క నిశ్చలత్వం క్రమం తప్పటం) కారణాల వల్ల, తీరనికోరికల వల్ల ఎక్కువగా పిల్లలలో వాంతులు, ఏబిహార్గతమయిన కారణం లేకుండానే ఏర్పడవచ్చును. దీనినే 'నెర్వస్' వామిటింగ్ అని కూడా అంటారు.

కారులో ప్రయాణం చేసినా, ఎత్తయిన ప్రదేశాలకు వెళ్లినా, లేక 'లిఫ్ట్' లో వేగంగా ఎత్తుగా వున్న ప్రదేశానికి వెళ్లినా, సముద్రయానం చేసినా, రంగులరాట్నంలో గిరగిరా తిరిగినా కొందరికి వాంతులు అవుతాయి.

చెవులలోని లోపలి భాగంలో ఎండోలింఫ్ అనే ద్రవం ఉంటుంది. ఈ ద్రవంలో ఉన్న ఎనుకలు కంపించి, మెదడుకి వెళ్లే సరుమును ప్రేరేపించటం వల్ల (మనిషి యొక్కస్థితత్వాన్ని కాపాడే భాగమునకు వెళ్లే సరం)... ఈ వాంతులు ఏర్పడతాయి.

ఈ వాంతుల చికిత్సను గురించి వచ్చేవారం. తెలియ చేస్తాను.

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

## తి. తి. దే. నిర్ణయాలు

ఆర్యా, కొంతకాలంగా తిరుమల తిరుపతి దేవస్థానము ధర్మకర్తల సంఘము చేయు నిర్ణయాలు చూస్తే ఎంతో బాధాకరంగానూ,ఆశ్చర్యకరంగానూ ఉంటున్నవి. ఏ దేవస్థానానికైనా దండే కనిపించే ధర్మం భక్తులకు లీర్థ ప్రసాదములు అందించుట. కాని చాలా సంవత్సరాలుగా తిరుపతి దేవస్థానములో వేంకటేశ్వర స్వామివారి ప్రసాదములు విక్రయించటం ఉంది. దర్శనానికి కూడ సంకటము వసూలు చేస్తున్నారు. ప్రసాదం తయారు చేయుటకు అయ్యే ఖర్చు పెరిగిందికదా ఇన్ని వేలమంది భక్తులకు ఉచితంగా ప్రసాదము పంచటము కష్టమని ప్రసాద విక్రయాన్ని సమర్థించినా అభిషేక లీర్థమును కూడా అమ

## హజ్‌సంఘ సభ్యుల నియామకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు15: రాష్ట్ర హజ్‌కమిటీ సభ్యులుగా 1974 సెప్టెంబరు 1 నుంచి మూడేండ్ల కాలానికి ఈ క్రింది వారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుస్ సలాంఖాన్, హాజి ఘయబుద్దీన్ (హైదరాబాద్) హాజి అనీల్ అలీఖాన్ ("సియాసత్" సంపాదకుడు) హాజి సయ్యద్ లతీఫుద్దీన్ ("రహనుమా—ఇ—దక్కన్" సంపాదకుడు) ఎమ్వురానా హాజి షేకన్ అహ్మదా షుత్తారి (చెయిర్మన్, మజ్లిస్—ఇ—ఉలేమా దక్కన్) అలీహాజి డాక్టర్ ఎస్. ఎ. కున్నాన్, హాజిమహ్మద్ రహంతుల్లా (మాజీ శాసన సభ్యుడు, కడప) హాజి అబ్దుస్ సత్తార్ (రిటైర్డ్ పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటు, కర్నూలు) హాజి హాదిర్, జి. హుస్సేన్‌అహ్మద్(విజయవాడ హాజి సులైమాన్‌ఖాన్ (గుంటూర్) హాజి సయ్యద్ అహ్మద్ (సైదాబాద్)

కేంద్ర హజ్ కమిటీకి సభ్యుడు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ ఈ సంఘం ఎక్సఫిషియో సభ్యులుగా వుంటారు. వాక్ఫ్ శాఖామంత్రి దీనికి అధ్యక్షుడుగాను, పోలీస్ కమిషనర్ కార్యదర్శిగాను వుంటారు.

## కౌతా కర్మాగారంలో సమ్మె

విజయవాడ, సెప్టెంబరు 15 : ఇచ్చటకు సమీపంలో గల రామవరప్పాడులో గల కపుతా ఉక్కు కర్మాగారంలో గల 200 మంది కార్మికులు నిన్న సమ్మె చేశారు. తమ కోర్కెలను యాజమాన్యం అంగీకరించనందుకు వారు సమ్మె చేస్తున్నట్లు ఉద్యోగుల సంఘం నాయకుడు విలేఖరులకు చెప్పారు. అయితే 1972లో ఒప్పందం ప్రకారం కార్మికులకు వేతనాలు ఇస్తున్నట్లు యాజమాన్యం ప్రతినిధి పి.టి.ఐ. విలేఖరికి చెప్పారు.

—:o:—

## లయోలా కాలేజి విద్యార్థి సంఘం కొత్త కార్యవర్గం

విజయవాడ, సెప్టెంబరు 15 : ఆంధ్ర లయోలా కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు నేడు జరిగాయి. అధ్యక్షుడు శ్రీ డి. జగదీష్‌బాబు, కార్యదర్శిగా శ్రీ పూడి అప్పారావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీ వై.వి. శాస్త్రి ఎన్నికయ్యారు.


### హోమియోపతి

హోమియోపతి వైద్యవిధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ (సెకండ్ ఫ్లోర్) 3/186, మౌంట్‌రోడ్, మద్రాసు—600002.

### కార్మికులు చేపట్టండు (అస్తమా)

పుట్టుకతో—దగ్గులు—పిల్లికూత పూర్తిగా తగ్గించుటకు సంప్రదించండి. 15.9.74 తేది నుండి 25—9—74 వరకు డా॥ S. అప్పారావు పుదయా లాడ్జి, పాండి బజారు, టి.నగరు, మద్రాసు17. ఫో440972

### వ్యాపారము

రూర్బన్‌గోదావరిజిల్లా డిస్టిలరీ పనులకు కెటరింగ్ ఆఫ్ ఇన్‌టెంట్ గల యీ క్రింది సంతకము దారులు, మెర్రాసిస్ నల్లయర్లు అండ్ కంపెనీ ఉత్పత్తి దారులలో వెంటనే సంప్రదింప గోరుచున్నాము రావ్, 95, రాయపేటహైరోడ్, మద్రాసు—4.

### పుస్తకములు

1 గ్రామ మునసబుల పరీక్షాదర్శనము 1, 2 భాగములు వెల : రు. 5—50, పోస్టేజి అదనం.

2 గ్రామకరణముల పరీక్షాదర్శనము 1, 2 భాగములు. వెల : రూ. 8—00, పోస్టేజి అదనం.

బాలసరస్వతి బుక్‌డిపో, మద్రాసు—1.

### వరుడు కావలెను

పి. యు. సి. చదివి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తూ 450 రూపాయలు సంపాదించు 25 సంవత్సరముల నక్షత్రని దేవాంగుల లమ్మాయికి అదే దేవాంగుల కుంలో చదువుకున్న 27 30 లోపు వయసుగల దొరికోరని వరుడు కావాలి. వివరములకు బాలు నెంబరు, 3281 C c, ఆంధ్ర పత్రిక, 7, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

### శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ నోటిఫికేషన్

సెర్టిఫికేషన్, ప్రీ యూనివర్శిటీ, వోకేషనల్ కోర్సెస్, సమ్మేళన కోర్సెస్ మరియు డిగ్రీలు, 1వ బి.ఎ ఎల్., 2వ బి.బి.ఎల్, బి.ఎల్, మూడు ఏండ్ల బి.ఎ. ఆనర్సు, ఫుర్దుయు ఎం.ఎం.( శ్రీ ఆర్గనైజేడ్, మరియు రెగ్యులర్ రెమ్యునరేషన్సు) మరియు బి.ఇడి. డిగ్రీలకు చెందిన నవంబరు—డిశంబరు 1974 పరీక్షలకు దరఖాస్తులు రిజిస్ట్రారు చేసుకుంటున్నారు. ఆలస్యరుసుము లేకుండా 1974 సెప్టెంబరు 30వ తేదీ, సెప్టెంబరు 15 రోజు పొడిగింపబడినది. యీ ప్రకటనద్వారా తెలియపరుచుచున్నది.

(లక్ష్మణ ద్వారా)

యూనివర్శిటీఫీస్

తే॥ 12.9.74. ఎం. సీ రామకృష్ణన్

తిరుపతి. రిజిస్ట్రార్.


## భారత్, పాక్‌ల మధ్య విమాన యానం: పరిశీలనకు త్వరలో ఏర్పాట్లు

ఇస్లామాబాద్, సెప్టెంబరు 15 : భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య విమాన సంబంధాలు, ఒక దేశంపై మరొక దేశపు విమానాలు ప్రయాణం సమస్యలను పరిశీలించటానికి, పరస్పర లాభదాయకమైన ప్రాతిపదికపై వాణిజ్యం అభివృద్ధి పరిశీలనకు రెండు దేశాలు పరస్పరం ప్రతినిధివర్గాలను పంపుకొనాలని నిర్ణయించినట్లు నిన్న యిచ్చట ప్రకటించారు.

భారత పాకిస్తాన్ దేశాల ప్రతినిధివర్గాల మధ్య మూడు రోజులపాటు జరిగిన చర్చల అనంతరం నిన్న విడుదల అయిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం పేర్కొన్నారు. శాస్త్రీయ సాంస్కృతిక రంగాలలో బృందాలను పంపుకొనటానికి కూడ ఈ సమావేశంలో అంగీకారం కుదిరింది.

సిమ్లా ఒప్పందంలోని అంశాలను ఆచరించటానికి బరిమీలో, దీక్షలో కృషి అవసరమని కూడ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

సహకారం, ఎదిరి దేశం సార్వభౌమాధికారం, ఎదిరి దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకొనకుండా ఉండటం సూత్రాలకు కట్టుబడి ఉంటున్నట్లు ఈ సంయుక్త ప్రకటనలో భారత్, పాకిస్తాన్ దేశాలు ప్రకటించాయి.

## కేవల్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 : మూడు లేక నాలుగు వారాలలో భారత దేశంనుంచి పాకిస్తాన్‌కు లక్కడ్‌నుంచి ఇక్కడకు టెలిఫోన్ చేయడానికి, టెలిగ్రామ్‌లు, ఉత్తరాలు, బంగీలు పంపడానికి వీలు కలుగవచ్చునని విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ నిన్న రాత్రి ఇక్కడకు చెప్పారు.

తపాలా, టెలికమ్యూనికేషన్ సంబంధిత పునరుద్ధరణకు ఉభయ దేశాలమధ్య రాకపోకలకుగాను జారీచేసే వీసాలకు సంబంధించిన ఒప్పందాలు వెంటనే అమలులోకి వచ్చాయనీ, అయితే వీటి అమలుకు సంబంధించిన సాంకేతిక, తదితర వివరాలు పూర్తి కావడానికి మూడు లేక నాలుగు వారాలు పట్టవచ్చుననీ కూడా ఆయన అన్నారు.

శ్రీ కేవల్‌సింగ్ ఇస్లామాబాద్‌లో జరిగిన భారత్—పాకిస్తాన్ చర్చలలో భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించి నిన్న రాత్రి ఢిల్లీకి తిరిగివచ్చిన అనంతరం విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో హాట్లాడుతూ ఈ విషయాలు తెలియజేశారు.

ఇక సాధ్యమైనంత త్వరలో వర్తకం, పౌర విమానయాన విషయాలపై చర్చలు జరిపేందుకు ప్రతినిధివర్గాలను పంపుకొనడం జరుగుతుందని తాము ఆశిస్తున్నామని శ్రీ కేవల్‌సింగ్ చెప్పారు.

"మేము కుదుర్చుకున్న ఒప్పందాలు శీఘ్రంగా అమలు చేయడం జరుగుతుందని నేను ఆశిస్తున్నాను" అని కూడా ఆయన అన్నారు.

నిన్న కుదిరిన ఒప్పందాలు ఉభయ దేశాల మధ్య మామూలు సంబంధాల పునరుద్ధరణ కృషిని ముందుకు తీసుకు వెళ్లగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రెండు దేశాల మధ్య రాజకీయ స్థాయిలో చర్చలు గరిగే అవకాశాన్ని గూర్చి అడుగగా శ్రీ కేవల్‌సింగ్ ఇలా ప్రత్యుత్తరమిచ్చారు: మంచి ఇరుగు పొరుగు సంబంధాలు ఏర్పాటు చేసుకొనడానికి అవసరమయిన కొన్ని మౌలిక విషయాలపై ఇంకా చర్చలు జరగవలసి ఉంది. ఈ చర్యలన్నీ తీసుకొనడం జరిగిన తరువాతనే రాజకీయ స్థాయిలో చర్చలను గూర్చి ఆలోచించే వీలు ఉంటుంది.

పాకిస్తాన్ విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీ అజీజుఅహ్మద్‌తో తాము సుదీర్ఘ చర్చలు జరిపామనీ, ప్రధానమంత్రి శ్రీ జుల్.ఎ. భుట్టోను కలుసుకుని అనేక విషయాలపై మాట్లాడామనీ శ్రీ కేవల్‌సింగ్ చెప్పారు.

ఈ చర్చలలో వాణిజ్యం, విమానయాన సదుపాయాల పునరుద్ధరణ, సాంస్కృతిక, విజ్ఞాన శాస్త్ర రంగాలలో పరస్పరం ప్రతినిధి వర్గాలను పంపుకొనడం వంటి విషయాలను ప్రస్తావించామని ఆయన వివరించారు.

## వచ్చేవారం రాష్ట్రపతి రాక సందర్భంగా పూనాలో ప్రదర్శనలు

పూనా, సెప్టెంబరు 15 : రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ మూడు రోజుల పాటు ఇక్కడవుండటానికి వచ్చేవారం ఇక్కడికి రానున్న సందర్భంగా, ఆయన ఎదుట ప్రదర్శనలు జరపాలని ఆరు యువజనసంఘాలు నిర్ణయించుకున్నాయి. దేశంలో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు స్కాలర్‌షిప్పులమొత్తాన్ని పెంచాలని వీరుకోరుతున్నారు.

సమాజవాది యువజనసభనాయకుడు డా. బాబాఅధల్ మాట్లాడుతూ ఈ స్కాలర్‌షిప్ మొత్తాన్ని 50 శాతంపెంచాలని తొమ్మిది నెలల క్రితం లోక్‌సభ తీర్మానించి ఉన్నప్పటికీ ఆ తీర్మానాన్ని అమలు జరుపడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.

—:o:—

## రాజమండ్రిలో బియ్యం, చక్కెర, సబ్బులు కొరత

రాజమండ్రి, సెప్టెంబరు 15 : రాజమండ్రి పౌరులు బియ్యం, చక్కెరి, సబ్బులు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. చక్కెర కార్డులపై వీటిని తెచ్చుకోవడానికి అవకాశం ఉన్నా, ఈ మధ్య జారీ చేసిన కార్డులపై ఏ వ్యాపారి వద్ద వీటిని తెచ్చుకోవాలో ఆ వ్యాపారి పేరు లేకుండా జారీ చేసినందువల్ల యీ యిబ్బంది ఏర్పడింది. కొన్ని కార్డులపై, అందుబాటులో లేని షాపుల పేర్లు వ్రాసినందున, ఆ కార్డుల తాలూకు ప్రజలు అంత దూరం వెళ్ల లేకపోతున్నారు. యీ యిబ్బందులు లేకుండా చేయాలని అధికార్లకు విజ్ఞప్తులు చేసుకుంటున్నారు.

(స్వ.వి)

—:o:—

బెంగుళూరు, సెప్టెంబరు 15 : రు. 350 లక్షల పెట్టుబడితో సోవినమ్నాల్లో సంయుక్త రంగంలో ఒక స్కూటర్లఫ్యాక్టరీని నెలకొల్పనున్నారు.



గుంటూరులో పోలీసు లైన్స్‌కు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సెప్టెంబర్ 1న శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. రాష్ట్ర మంత్రులు శ్రీ పసుమోలు వెంకట్రావు, శ్రీ మండలి వెంకటకృష్ణారావు, ఇన్‌స్పెక్టరు జనరల్ అబ్దుల్‌సలామ్‌ఖాన్, జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్యగార్లను చిత్రంలో చూడవచ్చును.

## వ్యవసాయోత్పత్తుల ధరల సంఘం సిఫార్సులకుమించి ధాన్యంధరలు: కేంద్రప్రభుత్వం నిర్ణయించేసూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 : వ్యవసాయ ధరల సంఘం వరి సేకరణ ధర క్వింటాలుకు 74 రూపాయలు ఉండాలని చేసిన సిఫార్సుకు మించి, వరి సేకరణ ధరను ఎక్కువ మొత్తంలో కేంద్రం నిర్ణయించగలదని నిన్న ఇక్కడ జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో స్పష్టమైన మాటన కనిపించింది.

అయితే క్వింటాలుకు 74 రూపాయల కంటే సేకరణ ధరను ఎంత ఎక్కువగా నిర్ణయించాలో కేంద్ర మంత్రివర్గం త్వరలో నిర్ణయిస్తుంది. ముఖ్యమంత్రుల సమావేశంలో వ్యక్తమైన వివిధ భావాలను దృష్టిలో పెట్టుకుని యీ నిర్ణయం జరుగుతుంది.

వరి ఉత్పత్తి రాష్ట్రాలయిన పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్తాన్ రాష్ట్రముల ముఖ్యమంత్రులు కోరినట్లుగా యీ సేకరణ ధర 100 రూపాయల వరకు మటుకు ఉండబోదని తెలుస్తున్నది.

వానలు సరిగా లేకపోవటం, విద్యుత్ సరఫరా పూర్తిగా లేకపోవటం చేత వ్యవసాయ ధరల సంఘం నిర్ణయించిన సేకరణ లక్ష్యాలను సాధించటం వీలుపడదని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రప్రభుత్వానికి నిన్నటి సమావేశంలో స్పష్టంగా చేశారని తెలుస్తున్నది.

నిన్న ముఖ్యమంత్రుల సమావేశం తరువాత 50 లక్షల టన్నుల ధాన్యం, 15 లక్షల టన్నుల ముతకధాన్యాల సేకరణ లక్ష్యం సాధించటం అసాధ్య విషయమని సమావేశం భావించినట్లు తెలిసారు.

వానల పరిస్థితిని తెలుసుకున్న తరువాత ఈ నెలాఖరుకో వచ్చే నెల మొదట్లోనో పంటల పరిస్థితి, సేకరణ అంచనాలుతెలియగలవని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ అంశాలను పరిశీలించడానికి ముఖ్యమంత్రులు వచ్చే నెలలో సమావేశం జరుపగలరని తెలుస్తున్నది.

ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానం చెబుతూ, కొందరు ముఖ్యమంత్రులు సూచించినట్లు ఆహార ధాన్యాల వ్యాపారాన్ని మొత్తం ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రశ్న లేదని అన్నారు.

దేశంలో ప్రభుత్వ పంపిణీ యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించటం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టంగా సూచించారు. ప్రజలకు యిచ్చిన కార్డుల మేరకు సరసర ధరల దుకాణాలలో ధాన్యాలను పూర్తిగా అందుబాటులో ఉండేటట్లు చేయటం అతి ముఖ్యమనీ, ఇట్టి పద్ధతి లేనిదే బ్లాకు మార్కెట్ పెరిగిపోతుందనీ కేంద్ర మంత్రి అన్నారు.

లోటుగ ఉన్న ఎరువుల సరఫరాకు, సేకరణ మొత్తానికి ముడిపెట్టే పద్ధతి అమలు జరపాలని నేడు ముఖ్యమంత్రుల సమావేశంలో దాదాపు ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఇటువంటి పద్ధతి ఏదైనా రూపొందించటం జరిగితే అది వచ్చే రాబోయే పంట కాలం నుండే అమలు జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

1974—75 సంవత్సరానికి గోధుమ సేకరణ ధరను యిప్పుడే ప్రకటించాలని హర్యానా, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పట్టుబట్టారు. దానిపై శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ ఎంత ధర నిర్ణయించాలి, అసలు ధరను నిర్ణయించాలా అన్న అంశాన్ని వచ్చే నెలాఖరుకు కేంద్రం నిర్ణయించగలదని అన్నారు.

దేశంలో ఆహార పరిస్థితి క్లిష్టంగా వున్నదనీ, అయితే చేయిదాటి పోలేదనీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. పరిస్థితిని ఎదుర్కోటానికి కొన్ని కఠిన నిర్ణయాలు చేయాలనీ, ఆయన అంటూ ప్రజలు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని కోరారు.

## కోటి టన్నులు పంపిణీ

ఈ సంవత్సరం ప్రభుత్వం పంపిణీ వ్యవస్థ ద్వారా కోటి టన్నుల ఆహార ధాన్యాలు పంపిణీ అవుతాయని కేంద్రమంత్రి ప్రకటించారు. అయితే ఎంత మేరకు ధాన్యాలను దిగుమతి చేసుకొనవలసి వుంటుందో ఆయన వివరించలేదు.

ఆహార ధాన్య సేకరణ ధర విషయంలోనే గాక, మండలాల విషయంలో గూడా ముఖ్యమంత్రుల సమావేశంలో విన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు. మండలాల విషయమై కూడా కేంద్రమంత్రివర్గం త్వరలో నిర్ణయం తీసుకొంటుందని ఆయన అన్నారు.

## సేకరణధరలు బాగా పెంచితే ప్రమాదం: వ్యవసాయోత్పత్తుల ధరల సంఘం హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 : ధాన్యసేకరణ ధర క్వింటాలుకు 74 రూపాయలుండాలని తాము చేసిన సిఫార్సును త్రోసివుచ్చి సేకరణ ధర క్వింటాలుకు 100 రూపాయలుగా నిర్ణయించటం వలన తీవ్ర పరిణామాలు సంభవించగలవని వ్యవసాయ ధరల సంఘం తీవ్ర హెచ్చరిక చేసింది.

24 నెలల కాలంలో ధాన్యసేకరణ ధర 54 రూపాయల నుండి 100 రూపాయలకు పెంచటం వలన ద్రవ్యోల్బణం ఎంతటి తీవ్ర స్థితికి చేరగలదో వూహించవచ్చునని ఆ సంఘం నిన్న సాయంత్రం విడుదల చేసిన 1974--75 బడ్జెట్ పంట నివేదికలో హెచ్చరించింది.

ఈ సంవత్సరం ఆహారధాన్యాల ధర పెంగటానికి వాతావరణ ప్రాతికూల్యాగాని, డబ్బు సరఫరా ఎక్కువగా ఉండటం కాని కారణాలు కావని యీ సంఘం స్పష్టం చేస్తూ పోయిన సంవత్సరం బడ్జెట్ పంట కాలంలో సేకరణ ధరను బాగా పెంచటం, తత్ఫలితంగా ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అయిన ఆహారధాన్యాల ధరలను పెంచటం చేతనే ఆహారధాన్యాల ధరలు పెరిగాయని ఆ సంఘం తీవ్రంగా విమర్శించింది.

పోయిన సంవత్సరం తమ సంఘం చేసిన సిఫార్సులను అతి జాగ్రత్తగా ప్రభుత్వం అమలుజరిపి ఉంటే యీ సంవత్సరం పరిస్థితి వేరుగా ఉండేదని కూడా ఆ నివేదికలో పేర్కొన్నారు.

విద్యుత్ సరఫరాను తక్కువ అవసరం గల రంగాలనుండి మళ్లించి ఎరువుల కర్మాగారాలకు సరఫరా పెంచాలని కూడ ఈ సంఘం సిఫార్సు చేసింది.

—:o:—

అహమ్మదాబాద్, సెప్టెంబరు 15 : పట్టణశివార్లలో కాపలావున్న పోలీసులకు తుపాకులను రక్షణగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొందరు దొంగలుమొన్నను పోలీసులలో ఘర్షణ పడిన ఫలితమిది.

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో నాయకత్వం మార్పు జరగదు —దీక్షిత్ ప్రకటన

సిమ్లా, సెప్టెంబరు 15 : కాంగ్రెస్ పాలనలోవున్న రాష్ట్రాలలో నాయకత్వంలో మార్పుచేయాలన్న ఉద్దేశం కాంగ్రెస్ అధిష్టానవర్గానికిలేదని దేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

దేశంలో నాయకత్వాన్ని దెబ్బతీయడానికి విచ్ఛిన్నకరశక్తులకు అనుమతించేది కూడా లేదని ఆయన పేర్కొన్నారు.

బియాస్‌నదిపై 330 మీటర్ల పొడవు గల వంతెనపై రాకపోకలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం జరిగిన బహిరంగసభలో శ్రీ దీక్షిత్ ప్రసంగిస్తూ కనీవినీఎరుగనటువంటి దుర్భిక్షం,వరదలమూలంగాను, తక్కువ ఉత్పత్తిమూలంగాను ఏర్పడిన ఆర్థిక యిబ్బందులను సమైక్యంగా ఎదుర్కొనాలని ప్రజలకు ఉద్బోధించారు.

అక్రమ నిల్వలు, బ్లాక్‌మార్కెటింగ్, తదితర అక్రమ పద్ధతులపై పోరాటాన్ని సాగించడానికి అన్ని స్థాయిలలోను దక్షతత్వం ఈనాడు అవసరమని ఆయన చెప్పారు.

## నగర పారిశుధ్య ఉద్యమం: శ్రీ వి. వి. గిరి ప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 15 : తాను స్థిరపడిన బెంగుళూరు నగరంకి "నగర పారిశుధ్య"ఉద్యమాన్నిమళ్లీప్రారంభించగలననిమాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న యిక్కడ అన్నారు.

తాను పైనూరు రాష్ట్ర గవర్నర్‌గా వున్నప్పుడు, మొదట ఈ ఉద్యమం బెంగుళూరులో ప్రారంభించానని, తాను బెంగుళూరు విడిచివెళ్ళిపోయాక ఆ ఉద్యమం లగిపోయిందని ఆయన అన్నారు.

## నక్సలైట్ల అరెస్టు

కలకత్తా, సెప్టెంబరు 15 : హుగ్లీ జిల్లాలోని ఇవోపూరీ ప్రాంతంలో పోలీసులు నిన్న ఒక అగ్రశ్రేణి నక్సలైట్‌ను, ఆరుగురు అనుయాయులు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. పెద్ద సంఖ్యలో తుపాకులు మొదలయినవి కూడా పోలీసులకు దొరికాయి.

## విశాఖ ఉక్కుఫ్యాక్టరీ : అక్కల కోటయ్య విజ్ఞప్తి

వీరాల, సెప్టెంబరు 15 : విశాఖ ఉక్కుఫ్యాక్టరీ గురించి కేంద్రం నానుడు ప్రకటనలు ఆంధ్రులకు చాలా భయాందోళనలు కలిగిస్తున్నాయనీ, ఈ విషయంలో ముఖ్యమంత్రి కేంద్రం నుండి స్పష్టమైన హామీ తీసుకుని పని వెంటనే ప్రారంభించేటట్లు చూడాలని శాసనసభలో సభ్యుడు శ్రీ అక్కల కోటయ్య విజ్ఞప్తి చేశారు.

అవసరమైతే ఇందు కోసం శాసనసభలను సమావేశపరచాలని, ఈ విషయంలో ఆంధ్రులంతా ఒక్క మాటపై ముఖ్యమంత్రి వెనుక నిలుస్తారని శ్రీ కోటయ్య తమ ప్రకటనలో పేర్కొన్నారు.

## అనకాపల్లి బెల్లం మార్కెట్టు మంత్రి ఆకస్మిక తనిఖీ: సరుకుల స్వాధీనం

అనకాపల్లి, సెప్టెంబరు 15 : ఈ నెల 13వ తేదీన రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి శ్రీ రాజమల్లు, అకస్మాత్తుగా అనకాపల్లిలోని బెల్లం మార్కెట్టును తనిఖీ చేశారు. బెల్లం కాంపిల్స్ తీసుకుని 20 వేల రూపాయల విలువగల బెల్లంను స్వాధీనం చేసుకొనవలసిందని జిల్లా వైద్య శాఖాధికారిని మంత్రి ఆదేశించారు.

గాంధి మార్కెట్‌లో అరిశుభ్రత స్థితి పట్ల మంత్రి ఆగ్రహం వెలిబుచ్చారు. మార్కెట్‌లో అరిశుభ్రతకు పురపాలక అధికారులు బాధ్యులని వర్తకులు చెబుతున్నారు. బెల్లంలో కల్తీకి వ్యవసాయదారులు పూర్తిగా బాధ్యులని బెల్లంను కల్తీ చేయటం వర్తకులకు అలవాటు అని వర్తకులు పేర్కొన్నారు.

ఈ నెల 16 నుండి బెల్లం మార్కెట్టును నిరవధికంగా మూసివేయాలని బెల్లం వర్తకులు నిర్ణయించారు. అలాగే ఇతర మార్కెట్ల విషయంలో కూడ నిర్ణయాలు చేయడమేగాక ఇతర ప్రాంతాలకు వర్తకులు ప్రతినిధులను పంపుతున్నారు. కల్తీ నిరోధ చట్టం మరింత బిగువుగా అమలు అయిలాలని కోరటానికి ప్రభుత్వం వర్తకులు రాయదారం పెంచటానికి వర్తకులు నిర్ణయించారు.

## కైకలూరువద్ద 30 బస్తాల ఎరువుల పట్టివేత

గుడివాడ, సెప్టెంబరు 15 : పశ్చిమ గోదావరి జిల్లాకు మూడు ఆర్.టి.సి. బస్సులలో తీసుకువెడుతున్న 30 బస్తాల యూరియాను మొన్న రాత్రి కైకలూరు వద్ద గుడివాడ ఆర్.డి.ఒ. శ్రీ అబ్బన్న కైకలూరు తాసిల్దారు సహాయంతో పట్టుకున్నారు. ముదునేపల్లిలో ఈ ఎరువుల బస్సులో ఎక్కించారని వెంకటసత్యనారాయణ అనే అతనిని పట్టుకున్నారని మిగతా కొంతమంది తప్పించుకు పారిపోయారని తెలిసింది.

గత రాత్రి మండవల్లి సమితిలోని లింగాలగ్రామంలో అనుమతి లేని గిడ్డంగులలో నిలవున్న 68 బస్తాల యూరియా 20—28 ఎకరాలు కైకలూరు తాసిల్దారు, మండవల్లి డి.డి.ఒ., డిప్యూటీ తాసిల్దారు సహాయంతో గుడివాడ ఆర్.డి.ఒ. దాడి చేసి గిడ్డంగులకు సీలువేశారు.

## భూమి తనఖా బ్యాంకు ద్వారా సన్నకారు రైతులకు ఋణాలు : కర్నూలులో

కర్నూలు, సెప్టెంబరు 15 : సన్నకారు రైతులకు, భూమి అభివృద్ధికి, పంపుసెట్ల కొనుగోలుకు, బావుల త్రవ్వకానికీ, ఉపయోగపడేందుకు ఋణాలను మంజూరు చేసే నిమిత్తం, కర్నూలు భూమి తనఖా బ్యాంకికి, ప్రభుత్వం రు. 15 లక్షలు అందజేసిందని, బ్యాంకి అధ్యక్షులు శ్రీ పి. చెన్నారెడ్డి నేడిక్కడ తెలియచేశారు.

## విద్యామంత్రి పర్యటన

హైదరాబాద్, సెప్టెంబరు 15 : విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఈ నెల 16 సాయంకాలం రైలులో బయలుదేరి 17న గూడూరు చేరతారు. ఆ ప్రాంతాలలో పర్యటించి ఆ రాత్రికి నెల్లూరులో బయలుదేరి 18 ఉదయానికి విజయవాడ వస్తారు. 18, 19 తేదీలలో కృష్ణాజిల్లాలో పర్యటించి 20 వ తేదీ ఉదయం విమానంలో గన్నవరం నుంచి హైదరాబాద్ చేరతారు.

## కాశ్మీర్‌పై పెక్కు అంశాలలో అంగీకారం: బేగ్ ప్రకటన

శ్రీనగర్, సెప్టెంబరు 15 : ప్రధాన మంత్రి ప్రతినిధి శ్రీ జి. పార్థసారథితో పెక్కుసార్లుగా తాము జరిపిన చర్చలలో "చాలా అంశాలపై" అంగీకారం కుదిరిందని ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్జల్‌బేగ్ తెల్పారు.

అయితే షేక్ అబ్దుల్లాతో ప్రధాన మంత్రి, విదేశాంగమంత్రి నేరుగా చర్చించదలచిన మూడు నాలుగు అంశాలు ఇంకా ఉన్నవని కూడా శ్రీ బేగ్ నిన్న ప్రచురించబడిన ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

అందువల్ల న్యూఢిల్లీకి రావలసిందిగా షేక్‌ను ఆహ్వానించడం జరిగిందనీ, ఆయన విదేశాంగ మంత్రిని, ప్రధాన మంత్రిని కలుసుకుంటారనీ శ్రీ బేగ్ చెప్పారు.

"కేంద్రంతో జమ్ము, కాశ్మీర్ సంబంధాలలోని దాదాపు అన్ని అంశాలపైన నిర్మొహమాటంగా, లోతుగా చర్చించాము. కొన్ని అంశాలపై ఉభయ పక్షాలవారి మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నమాటనిజమే" అని శ్రీ బేగ్ వివరించారు.

1953 లో షేక్ అబ్దుల్లాను ప్రధాన మంత్రి పదవినుంచి తొలగించక మునుపు రాజ్యాంగరీత్యా ఉన్న ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న సూచన గూర్చి అడుగగా, దీని విషయంలో కూడా కొంత ప్రగతిని సాధించినట్లు శ్రీ బేగ్ చెప్పారు.

ఉదాహరణకు ప్రధానమంత్రి పదవిని, సదర్—ఇ—రియాసత్ పదవిని పునరుద్ధరించడానికి కేంద్రం అంగీకరించిందనీ, ఈ రెండు పదవులు 1953 లో ఉండేవనీ ఆయన తెల్పారు. ఏది ఎలాఉన్నా, భారత్—కాశ్మీర్ సంబంధాలలో సహకారం, సుహృద్భావం, పరస్పర విశ్వాసంతో కూడిన శకానికి నాంది పలుకగల నూతన అధ్యాయాన్ని ప్రారంభించడానికిగాను అన్ని సమస్యలను పరిష్కరించుకొనడానికి కృషి జరుగుతున్నదన్నారు.

## స్వరన్‌సింగ్‌తో అబ్దుల్లా చర్చలు

షేక్ అబ్దుల్లా నిన్న శ్రీనగర్ నుంచి ఇక్కడకు రాగానే విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్‌సింగ్‌ను కలుసుకున్నారు.

శ్రీ అబ్దుల్లాతో సమావేశానికి ముందు శ్రీ స్వరన్‌సింగ్ ప్రధాన మంత్రిని కలుసుకుని చర్చలు జరిపారు.

శ్రీ షేక్‌తోపాటు శ్రీనగర్‌నుంచి వచ్చిన ప్లెబిసైట్ ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్జల్ బేగ్ ప్రధాన మంత్రి ప్రతినిధి శ్రీ జి. పార్థసారథిని కలుసుకున్నారు.

కాల్మల్‌లో ప్రభుత్వ వ్యవస్థకు సంబంధించిన రాజకీయ అంశాలపై సుమారు రెండు మాసాల క్రితం శ్రీ అబ్దుల్లా, శ్రీ స్వరన్ సింగ్ చర్చలు జరిపారు.

## బంగారు గొలుసు అపహరణకు 18 మాసాలు శిక్ష

జగ్గయ్యపేట, సెప్టెంబరు 15 : క్రితం ఆదివారంనాడు మధ్యాహ్నం మంగొల్లు గ్రామంలో కటారు అనంతమ్మ అనే వృద్ధురాలు పొలంలో పని చేసుకుంటూ ఉండగా మన్నె పోగు నాగయ్య అనే యువకుడు ఆమె వద్దకువెళ్లి కొంచెం కొడవలి ఇస్తారా అంటూ సంభాషణ ప్రారంభించి కాస్సేపైన తరువాత అమాంత ఆమె మెడలోని బంగారపు గ

ఆసియా ఆటల పోటీలు

# "స్టీపుల్ ఛేజ్"లో గుర్‌మెజ్ సింగ్‌కు రజత పతకం

టెహరాన్, సెప్టెంబరు 15 : ఆసియా ఆటల పోటీలలో పురుషుల మూడు వేల మీటర్ల "స్టీపుల్ ఛేజ్" (పరుగు సందేంలో అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవడం) పోటీలో భారత్‌కు చెందిన గురుమెజ్ సింగ్ నిన్న రజత పతకాన్ని గెల్చుకొన్నాడు.

జపాన్ జవుళి కార్మికుడయిన కోయామా గుర్‌మెజ్ కన్నా 25 మీటర్లు ముందుగా లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణ పతకాన్ని సంపాదించుకున్నాడు. గురుమెజ్ చివరి దశలో సర్వ శక్తులనూ ఉపయోగించి ముందుకువెళ్లడానికి ప్రయత్నించాడు కాని దురదృష్టవశాత్తు చివరి దశలో బోదెను దాటాల్సి వచ్చినప్పుడు కాలు జారి అందులో పడిపోయి లేవలేకపోయాడు.

చైనాకు చెందిన కావోయూ—కుయూ స్త్రీల 'డిస్క్ త్రో'లో 51.56 మీటర్లు దూరం డిస్కును విసిరి స్వర్ణ పతకాన్ని గెల్చుకున్నది.

## బాక్సింగ్‌లో అన్యాయం

సావి వెయిట్ బాక్సింగ్ పోటీలో భారతీయ వస్తాదు తిల్‌బహదూర్‌బురా గత రాత్రి ఆఖరి దెబ్బలో ఇరాన్‌కు చెందిన అబ్దుల్ రెజిఅందవేన్‌ను పడగొట్టినప్పుడు బురా విజేతగా అర్హతను కోల్పోయాడని రిఫరీ ప్రకటించాడు. దానితో దాదాపు కొట్లాట జరిగినంత పని అయింది. భారతీయ అధికారులు, ప్రేక్షకులు న్యాయ నిర్ణేత మీదకు కోపంగా వెళ్లారు. వారిని ఆటకాయించడానికి పోలీసులు ప్రయత్నించడంతో త్రోవులాట ప్రారంభమయింది.

బురా చివరగా కొట్టిన దెబ్బకు ఇరాన్ వస్తాదు స్పృహ తప్పి పడిపోయాడు. తాను ఆగవసించింగా ఆదేశించిన తర్వాత బురా దెబ్బతీశాడని, అందుచేత విజేతగా బురా అర్హతను కోల్పోయాడని, ఇరానియన్ వస్తాదే విజేత అని రిఫరీ ప్రకటించారు. దీనితో బురాకు రజత పతకం మాత్రమే లభించింది.

## ఫుట్‌బాల్ పోటీల నుంచి ఇజ్రేల్ బహిష్కరణ

ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య ఇకపై నిర్వహించే ఫుట్‌బాల్ పోటీలనుంచి ఇజ్రేలును బహిష్కరించాలని సమాఖ్య మహాసభ నిన్న టెహరాన్‌లో నిర్ణయించింది.

తైవాన్ స్థానే చైనాకు సమాఖ్యలో సభ్యత్వమిస్తూ మరొక తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది.

## ఇందిరాగాంధి అనుకూల నినాదాలు

నిన్న ఇక్కడ భారత్, పాకిస్తాన్‌ల మధ్య హాకీ పోటీ జరిగినప్పుడు భారతీయ జట్టు నాయకుడు అజిత్‌పాల్‌సింగ్ గోలు చేయడంలో ప్రేక్షకులలోని భారతీయులు "ఇందిరాగాంధి వర్ధిల్లాలి" అనే నినాదాలు దిక్కులుపిక్కటిల్లేలా చేశారు.

ఆట 1—1 స్కోరులో డ్రా అయినప్పుడు వేలాది భారతీయులు, పాకిస్తానీయులు ఆటస్థలంలోనికి వెళ్లి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

## సైక్లింగ్‌లో ఇరాన్ విజయాలు

పురుషుల 180 కిలోమీటర్ల సైక్లింగ్ పోటీలో స్వర్ణ, కాంస్య, రజత పతకాలు నిన్న ఇరానియన్లకే లభించాయి. స్వర్ణ పతక విజేత అయిన హుసన్ ఫార్ద్ 5 గంటల 16 నిముషాల 12 సెకెన్లలో లక్ష్యాన్ని చేరుకున్నారు.

13వ రోజుగా నిన్న పోటీలు ముగిసే టప్పటికి వివిధ దేశాలకు లభించిన పతకాల వివరాలు:

| | స్వర్ణ | రజత | కాంస్య |
|---|---|---|---|
| జపాన్ | 70 | 46 | 48 |
| ఇరాన్ | 34 | 27 | 15 |
| చైనా | 29 | 42 | 22 |
| ద. కొరియా | 16 | 22 | 15 |
| ఉ. కొరియా | 15 | 14 | 16 |
| ఇజ్రేల్ | 5 | 2 | 8 |
| ఇండోనేసియా | 3 | 4 | 4 |
| థాయ్‌లెండ్ | 3 | 2 | 8 |
| భారత్ | 2 | 8 | 11 |
| మంగోలియా | 2 | 5 | 8 |
| బర్మా | 1 | 2 | 3 |
| పాకిస్తాన్ | 1 | 0 | 7 |
| ఇరాక్ | 1 | 0 | 4 |
| శ్రీలంక | 1 | 0 | 0 |
| సింగపూర్ | 0 | 3 | 6 |
| ఫిలిప్పీన్స్ | 0 | 2 | 12 |
| కువయిట్ | 0 | 1 | 0 |
| అఫ్ఘనిస్తాన్ | 0 | 0 | 1 |
| మలేసియా | 0 | 0 | 2 |

## పరిమితంగా పరపతి సహాయం: వైశ్యాబ్యాంకి అధ్యక్షుని వివరణ

విజయవాడ, సెప్టెంబరు 15 : ద్రవ్యోల్బణాన్ని నిరోధించడంకోసం ద్రవ్య చెలామణిని తగ్గించడానికి రిజర్వు బ్యాంకి పరపతిని స్థంభింపజేసినదని, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా రిజర్వు బ్యాంకి నిర్ణయాన్ని చిన్న, పెద్ద బ్యాంకులన్ని కూడా పాటించవలసి వున్నదని అందుచేత భాతాదారులు కోరినంతగా పరపతి సహాయాన్ని అందజేయలేక పోతున్నామని వైశ్యా బ్యాంకి అధ్యక్షుడు శ్రీ ఎం. వి. ఎస్. సెట్టి గతరాత్రి ఇక్కడ తెలియజేశారు.

ఆతిదేయ సంఘంవారు తన గౌరవార్థం హోటల్ నటరాజులో విందు చేసినప్పుడు శ్రీ సెట్టి మాట్లాడుతూ పరపతి స్థంభన వల్ల కొన్ని మంచి ప్రయోజనాలు పున్నా పరోక్షంగా ఉత్పత్తి దెబ్బతినడానికి అది దారి తీస్తుందని చెప్పారు. వనరులను సమీకరించడం ఒక్కటే ప్రస్తుతం పరిస్థితిలో మనం చేయవలసిన పని అనిఆయన అన్నారు. వైశ్యా బ్యాంకి ప్రగతిని సమీక్షిస్తూ బ్యాంకికి గల మొత్తం శాఖలలో 50 శాతం ఆంధ్ర ప్రదేశ్‌లోనే వున్నాయన్నారు. రిజర్వు బ్యాంకి రైసెన్సింగ్ విధానం మూలంగా ఎక్కువ శాఖలను ఏర్పాటు చేయలేక పోతున్నామన్నారు. సభకు శ్రీ మద్ది సుదర్శనం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పచ్చివులుసు వెంకటసుబ్బారావు, ధరమ్‌చంద్ బినాకియా స్వాగతం పలికారు. శ్రీ నారాయణరావు వందన సమర్పణ చేశారు.

## శ్రీకాకుళం, కడప జిల్లాలలో సన్నకారు రైతుల అభివృద్ధికి పథకాల అమలు

హైదరాబాద్, సెప్టెంబరు 15 : సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ద్వారా 1974—75 సంవత్సర కాలంలో శ్రీకాకుళం జిల్లాలో అమలుపరచే పథకాలకు రూ. 42 లక్షలకు మించకుండా ఖర్చు చేయడానికి కేంద్రప్రభుత్వం అనుమతించింది. ఈ మొత్తములో రూ 5 లక్షల 50 వేలు వ్యవసాయానికి, రూ. 17 లక్షలు 50 వేలు చిన్నతరహా సేద్యపు నీటి పథకాలకు, రూ. 6 లక్షలు పశువుల పెంపకానికి, పాడిశ్రమకు, రూ. 8 లక్షల 50 వేలు మత్స్య పరిశ్రమకు సంబంధించిన పథకాలకు, రూ. 1 లక్షా 25 వేలు సహకార సంస్థల అభివృద్ధికి, రూ. 3 లక్షల 25 వేలు పాలనా వ్యవహారాలు, ప్రాజెక్టు సిబ్బంది ఖర్చుల నిమిత్తం కేటాయిస్తారు.

ఇదికాకుండా కేంద్రప్రభుత్వము రూ. 17 లక్షలు గ్రాంట్లు రూపంలో మంజూరు చేసింది.

సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ద్వారా 1974—75 సంవత్సర కాలంలో కడప జిల్లాలో అమలుపరిచే పథకాలకు రూ. 38 లక్షలకు మించకుండా ఖర్చు చేయడానికి కేంద్రప్రభుత్వం అనుమతించింది. ఈ మొత్తములో రూ. 3 లక్షల 50 వేలు వ్యవసాయానికి, రూ. 17 లక్షలు చిన్నతరహా సేద్యపు నీటి పథకాలకు, రూ. 5 లక్షల 50 వేలు పాడి పశువుల పెంపకానికి, రూ. 9 లక్షల 25 వేలు సహకార సంస్థల అభివృద్ధికి, లక్ష రూపాయలు అమ్మకానికి, నిల్వ చేయడానికి, రూ. లక్షా 75 వేలు పాలనా వ్యవహారాలు, ప్రాజెక్టు సిబ్బంది ఖర్చుల నిమిత్తం కేటాయిస్తారు.

యిది కాకుండా కేంద్రప్రభుత్వము రూ. 13 లక్షలు 76 వేలు గ్రాంట్ల రూపంలో మంజూరు చేసింది.

—:o:—

## నాటుసారా తయారీ నేరానికి రెండేళ్ళు కఠిన శిక్ష

పత్తినపల్లి, సెప్టెంబరు 15 : పత్తినపల్లి మొదటి తరగతి మేజిస్ట్రేట్ శ్రీ వి.వి. రాఘవన్ మొన్న గుళ్లపల్లి గ్రామానికి చెందిన పిట్టల వెంకటస్వామికి నాటు సారా కాచిన నేరానికిగాను రెండు సంవత్సరాల కఠిన శిక్షను 50 రూపాయల జరిమానాను విధించారు. అదే గ్రామానికి చెందిన కేదారి వెంకటేశ్వర్లుకు సారాయిని కలిగి ఉన్న నేరానికి రెండు సంవత్సరాల కఠిన శిక్షను 100 రూపాయల జరిమానాను విధించారు. (స్వ.వి.)

—:o:—

## హనుమాన్ సహకార చక్కెర కర్మాగారం

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబర్ 15: హనుమాన్‌జంక్షన్‌లో హనుమాన్ సహకార చక్కెర మిల్లు ఏర్పాటు విషయమై చర్చలు జరపడానికి గన్నవరం, నూజివీడు, గుడివాడ సహకార భూమితనఖా బ్యాంకుల మేనేజర్లు, సబ్ రిజిస్ట్రార్లు, రాష్ట్ర సహకార భూమి తనఖా బ్యాంకి విజయవాడ శాఖ మేనేజరు మొదలయినవారితో యీ నెల 12న ఇక్కడ ఒక సమావేశం జరిగింది. చక్కెర కర్మాగారం వాటా ధనం చెల్లించడం కోసం రైతులకు రూ. 50 లక్షల మేరకు అప్పుగా ఇవ్వడానికి ఈ సమావేశంలో ఒక పథకాన్ని రూపొందించారు. కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి. దక్షిణామూర్తి కర్మాగారం వివరాలు తెలిపారు. కేంద్ర భూమితనఖా బ్యాంకి బ్రాంచి మేనేజరు శ్రీ ప్రసాద్ డిశంబరులోపల ఋణాలను మంజూరు చేయగలనని వాగ్దానం చేశారు. కర్మాగారం పాలనా అధికారి శ్రీ ధన్‌వంత్ వందనసమర్పణ చేశారు.

## విశాఖ, మహబూబ్‌నగర్ జిల్లాలలో పంచాయతీ మండలి బృందం పర్యటన

హైదరాబాదు, సెప్టెంబరు 15 :ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్యమండలి వారు పంచాయతీరాజ్యకు సంబంధించిన విద్య, తదితర అంశాల పరిశీలనకు నియమించిన బృందం వారు ఈ నెల 17—18 తేదీలలో విశాఖపట్నం, 21—22 తేదీలలో మహబూబ్‌నగర్ సందర్శిస్తారు. మండలి అధ్యక్షుడు శ్రీ ఎన్. యతిరాజారావు, ఉస్మానియా అధ్యాపకులు ప్రొఫెసర్ ఎం. ముత్తారెడ్, డాక్టర్ ఎస్. పాండురంగారావు దీనితో సభ్యులుగా వున్నారు.

## విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ : ప్రధానికి రంగా హెచ్చరిక

నిడుబ్రోలు, సెప్టెంబరు 15 : విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రస్తుతానికి నిలిపివేయడమో, లేక మరి మందగింపచేయడమో చేయాలన్న కేంద్రప్రభుత్వ ఆలోచన పట్ల, ప్రజలలో చెలరేగే భయాందోళనలను గుర్తించాలని ప్రధానమంత్రికి శ్రీ ఎన్. జి. రంగా హెచ్చరిక చేశారు.

శ్రీమతి గాంధికి శ్రీ రంగా ఒక టెలిగ్రాం పంపుతూ, ఉక్కుఫ్యాక్టరీ వ్యవహారం ఆంధ్రులు చాలా ఆవేశంలో హామీపెట్టినదని, వారికి కేంద్రప్రభుత్వం చెప్పగోట్టరాదని హెచ్చరించారు.

# కాకినాడ సూపర్‌బజార్

కాకినాడ, సెప్టెంబరు 15 : కాకినాడ పట్టణంలో కొత్తగా నిర్మించిన సూపర్ బజార్‌కు సహకార మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ప్రారంభోత్సవంచేశారు. అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో కృషిచేయాలనికోరారు. దళారులు తొంగించి ధరలను అదుపులో ఉంచడానికి వినియోగదారుల సహకార దుకాణాలు ఏర్పాటవుతున్నాయన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. రంగాచారి అధ్యక్షత వహించారు. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. వి. శేషగిరిరావు స్వాగతం పలికారు.

ప్రధాన భవన నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు కావాలని, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ యు. కె. రే అన్నారు. శ్రీ సిహెచ్. శివప్రకాశం నివేదిక చదివారు.

1971లో ప్రారంభమైన సూపర్‌బజారు లగ్జి నమూదానికి దోపిడికి గురయింది. భీమా సంస్థనుండి రు. 2.52 లక్షలు లభించాయి. ప్రభుత్వ సహాయంతో తిరిగి నిర్మించడం జరిగింది. దీనికి 12 శాఖలు న్నాయి. నష్టంమీద నిర్వహిస్తున్నారు.

పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎన్. బి.సి. బి. కె. సత్యనారాయణరావు సావెనీర్‌ను విడుదల చేశారు.

కాకినాడ కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు శాఖకు ప్రారంభోత్సవం చేశారు. డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి శ్రీ సత్యనారాయణమూర్తి స్వయంపృత్తి పథకాన్ని వివరించారు. శాసన సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు ప్రసంగించారు.

కాకినాడ పట్టణంలో ప్రతి 500 మందికి ఒక కిరాణా దుకాణం ప్రారంభించాలన్నారు. కిరాణా వర్తకుల సవాల్‌ను ఎదుర్కొనడానికి యిది అవసరమన్నారు. (స్వ.వి.)

## ఎరువుల అక్రమ అమ్మకం : ఇద్దరు అరెస్టు

హైదరాబాదు, సెప్టెంబరు 15: కర్నూలు జిల్లా రేగడిగూడూరులో అనుమతి లేకుండా రసాయనిక ఎరువులను నిల్వ చేసి అమ్ముతున్నందుకు పేరెడ్డి అచ్చమ్మ, పేరెడ్డి నాగిరెడ్డి అనే వారిని నిఘావిభాగంవారు అరెస్టు చేశారు. 79 బస్తాల రసాయనిక ఎరువులు పట్టుకొని వెలిగోడు పోలీసుస్టేషన్‌లో కేసు రిజిస్టరు చేశారు.

## గిద్దలూరు తాలూకాలో అనావృష్టి : పంటలకు దెబ్బ

గిద్దలూరు, సెప్టెంబరు 15 : గిద్దలూరు తాలూకాలో అనావృష్టి మూలంగా చెరువులలో నీరు లేక, వేసిన నారు ఎండిపోయి సెట్టు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని బావుల క్రింద వేసిన పైరులు కూడా దెబ్బ తిన్నాయని తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ తుపాకుల బసవయ్య తెలియజేస్తున్నారు. గ్రామంలో త్రాగడానికి మంచి నీరు కూడా దొరకడం లేదని, అందుచేత ప్రభుత్వం ఋణాల వసూలును నిలిపి, బావులను లోతు చేయించడానికి కొత్త బావులను త్రవ్వించడానికి తిరిగి ఋణాలను ఇప్పించాలని ఆయన కోరారు. కంభం చెరువునకు కృష్ణా నదిలో నుంచి నీటిని సరఫరా చేయాలని ఆయన సూచించారు.










a handy way to help the handicapped!

పెట్టుబడి 1 రూపాయి
లాభం అనేక లక్షలు

వికలాంగులకు సాయపడుట కొక వినూత్న విధానం

శారీరకముగా అంగవైకల్యము గలవారికి పునరావాసము కలిగించుటకు ముఖ్యమంత్రి సహాయ నిధికి తోడ్పడండి.

తమిళనాడు రాఫిల్ మహత్తర డ్రా వివరములు

ఇంత రకు లేని గొప్ప మొదటి బహుమతి రు. 10 లక్షలు

2వ ప్రత్యేక బహుమతి (అన్ని సీరీస్‌కు సమానము) రు. 2 లక్షలు

1వ బహుమతి ఒక్కొక్క సీరీస్ రు. 1 లక్ష

ఇంకా అనేక ఇతర ఆకర్షణీయమైన బహుమతులు

డ్రా తేదీ 28-9-74

బహుమతుల మొత్తం: 12312 (10 సీరీస్‌తో)

మొత్తం బహుమతుల సొమ్ము : రు. 35 లక్షలు

తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు కొనండి

ఒక టిక్కెట్టు ఖరీదు రు. 1/- మాత్రమే

జారీ చేసినవారు: డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ & పబ్లిక్ రిలేషన్స్, గవర్నమెంట్ ఆఫ్ తమిళనాడు మద్రాసు-600009.

ఉత్తరప్రత్యుత్తరాలన్నియు డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్(రాఫిల్) మద్రాసు-600002 అను అడ్రసునకు మాత్రమే వ్రాయవలెను.

DRAW 28-9-74



F. T. A. ట్రేడింగ్ కంపెనీ, మద్రాస్

మాన్యుఫాక్చరర్సు :- 'ఈగిల్' మరియు 'పారెట్' బ్రాండ్ రబ్బరు సొల్యూషన్స్

16-9-74 నుండి వాడకందార్ల సౌకర్యార్థం విజయవాడలో తమ బ్రాంచి

24-9-35, బాపట్లవారి వీధి, రామానగర్, విజయవాడ-3.

నందు తెరువనున్నారని తెలియజేయుటకు ఆనందిస్తున్నాము. పుట్‌వేర్, సైకిల్ టైర్లు, గ్లౌజెస్, ఫర్నిచరు, సోఫా, కారు సీటింగ్ & లైనింగ్ మాన్యుఫాక్చరర్సు తమకు కావలసిన సొల్యూషన్లను వారి బ్రాంచి ఆఫీసు నుండి పొంది, తమ సహకారమును అందించగోరుచున్నారు.



దివ్యశ్రీ యెజ్ఞన బుల్లెమ్మగారు

సంస్మరణ

(ప్రథమ వర్ధంతి — 20.9.74)

మాతృమూర్తీ!

మీరు శివసాయుజ్యము నొంది రాలమునంలో 1 సం. గడిచిపోయింది. మీ నిత్య తేజోమూర్తి మా ముందు తిరుగాడుతూనే, ఇప్పటికీ స్వామి సన్నిధిలో ఉన్నట్లు భ్రమింపచేస్తోంది. మీ దివ్య స్మృతులు ఎన్నటికీ మరువలేని, నిరంతరం మీ ఆత్మకు శాంతిని కాంక్షించే

మీ,

కైకరం, ప్రసాద్.


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.